ప్రతిక్షణం... ప్రజాపక్షం
AKSHITHA TV

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY








epaper.aakshitha.com
akshithanews
akshithatelugudaily
శనివారం 5, ఏప్రిల్ 2025
సంపుటి : 15
సంచిక : 164
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్


## హిందువుల రక్షణపై
# దృష్టి పెట్టండి

**బంగ్లా నేతకు ప్రధాని మోడీ హెచ్చరిక లాంటి సూచన**



వార్త 2లో

## మెరుగైన విద్య
# మన టార్గెట్

- ఉత్తమ విద్య రూపకల్పన దిశగా అడుగులు
- క్షేత్రస్థాయి పరిశీలనతో పాలసీ రూపొందించాలి
- మేధావులు, అధికారులు, ఎన్జీవోలతో సమీక్ష
- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్

తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యావ్యవస్థ రూపకల్పనకు ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమని సీఎం తెలిపారు. విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలనిసూచించారు.





2లో

## కంచ గచ్చిబౌలి భూవివాదానికి
# చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు

- సచివాలయంలో మంత్రుల కమిటీ భేటీ
- సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కార్యాచరణ

వార్త 2లో



## నిలదీస్తే
# జైలుకేనా ?

- సోషల్‌మీడియాపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు
- మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు హరీశ్‌రావు

సీఎం రేవంత్ పాలనను నిలదీసే వారిపై అక్రమ కేసులు పెడుతూ జైలుకు పంపిస్తున్నారని.. ముఖ్యంగా బీఆర్‌ఎస్ సోషల్‌మీడియాపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. హెచ్‌సీయూ విషయంలో ప్రభుత్వాన్ని నిలదీసినందుకు విద్యార్థులు, బీఆర్‌ఎస్ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్‌పై అక్రమ కేసులు బనాయించడం సరికాదన్నారు



వార్త 2లో

# జింకలపై కుక్కల దాడి

- గతంలో ఇలాంటి ఘటనలు చూశామా..?
- మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుక్కల దాడిలో ఓ జింక ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఎంతోగానో కలిసివేసిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇదివరకు ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా హెచ్‌సీయూలో చూశామా అని కాంగ్రెస్‌ను ఆయన నిలదీశారు. ఈ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికే అంటాయని కేటీఆర్ పేర్కొన్నారు.



వార్త 2లో



# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్.గౌతంరావు

**ఈ నెల 23న పోలింగ్.. 25 ఫలితాలు**

2

హైదరాబాద్ స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరును పార్టీ అధిష్టానం శుక్రవారం ప్రకటిం చింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్.గౌతంరావు పేరును ఖరారు చేసింది.

# గులాబీ నేతలతో దళపతి

- రజతోత్సవ సభ ఏర్పాటు..
- కార్యక్రమాలపై దిశానిర్దేశం

హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నేతలతో మాజీ సీఎం , బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సమావేశం అయ్యారు. ఎర్రవల్లిలోని తన నివాసంలో బీఆర్‌ఎస్ నేతలతో ఆయన భేటీ అయ్యారు.



వార్త 2లో

# కొనుగోలు కేంద్రాల వద్ద చర్యలు చేపట్టాలి

**అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

వార్త 2లో



# సన్నబియ్యం పథకానికి అనూహ్య స్పందన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయమని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. పేదలను ఆదుకునేలా దీనిని ప్రవేశ పెట్టామని అన్నారు. ఏరాష్ట్రం కూడా ఇలాంటి నినర్ణయం తీసుకోలేదన్నారు. ఈ పథకానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. దాదాపు 80 శాతం మంది పేదలు లబ్ధి పొందనున్నట్లు- తెలిపారు. కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సన్నబియ్యం పంపిణీపై సమీక్షించారు. లబ్ధిదారుల ఇళ్లల్లో ప్రజాప్రతినిధులు భోజనం చేయాలన్నారు. శ్రీరామనవమి రోజున భద్రాచలంలో ఓ లబ్ధిదారుడి ఇంట్లో సీఎం భోజనం చేయనున్నట్లు- తెలిపారు. పంపిణీలో అవకతవకలకు ఆస్కారం ఉండొద్దని, తేడా జరిగితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులంతా సందర్శించాలని కోరారు.



# గ్రూప్-1 నియామకాలుకు లైన్‌క్లీయర్

**జీవో 29 ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ కొట్టివేత**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

గ్రూప్-1 నియామకాలుకు లైన్‌క్లీయర్ అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. జీవో 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ గ్రూప్ 1 అభ్యర్థులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న తెలంగాణ ప్రభుత్వం జీవో 29ని జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా పిటిషన్ కొట్టివేతతో గ్రూప్ 1 నియామకాలకు అడ్డంకి తొలగింది. ఇప్పటికే టీజీపీఎస్సీ గ్రూప్1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. త్వరలో 1:2 నిష్పత్తిలో సర్టిఫికెట్ల పరిశీలన చేయనుంది.

# నిలదీస్తే జైలుకేనా ?

### సోషల్‌మీడియాపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు

### మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు హరీశ్‌రావు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

సీఎం రేవంత్ పాలనను నిలదీసే వారిపై అక్రమ కేసులు పెడుతూ జైలుకు పంపిస్తున్నారని.. ముఖ్యంగా బీఆర్ఎస్ సోషల్‌మీడియాపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. హెచ్‌సీయూ విషయంలో ప్రభుత్వాన్ని నిలదీసినందుకు విద్యార్థులు, బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్‌పై అక్రమ కేసులు బనాయించడం సరికాదన్నారు నేడు నల్లగొండ జిల్లా, మర్తినేని గూడెం మాజీ సర్పంచ్ బండమీది రామును అక్రమంగా పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఇలా ఎంతమందిపై కేసులు పెట్టుకుంటూ వెళ్తారు రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కేసులు పెడతారా? ఇదెక్కడి ప్రజాస్వామ్యం? ఇదేం ఇందిరమ్మ రాజ్యం? అని హరీశ్‌రావు నిలదీశారు. అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. మీ బెదిరింపులకు భయపడేది లేదని మరోసారి స్పష్టం చేస్తున్నాం. రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు, దివ్యాంగులకు.. ఇలా అన్ని వర్గాల ప్రజలకు మీరు ఇచ్చిన హామీలను అమలు చేయించేదాకా బిఆర్ఎస్ పార్టీ వదిలిపెట్టదు. ఎక్కడికక్కడ మిమ్మల్ని నిలదీస్తాం. ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు. ఇప్పటికైనా కక్షసాధింపు పనులు మానుకుని పాలనపై దృష్టిపెట్టాలని హితవుపలికారు.

# జింకలపై కుక్కల దాడి

### గతంలో ఇలాంటి ఘటనలు చూశామా..?

### మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుక్కల దాడిలో ఓ జింక ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఎంతోగానో కలిసివేసిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇదివరకు ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా హెచ్‌సీయూలో చూశామా అని కాంగ్రెస్‌ను ఆయన నిలదీశారు. ఈ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికే అంటాయని కేటీఆర్ పేర్కొన్నారు. అత్యాశతో కూడిన కాంగ్రెస్ ప్రభుత్వం జింకలకు నెలవైన కంచ గచ్చిబౌలి భూములను ధ్వంసం చేసింది. దీంతో ఆ ప్రాంతంలో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ జింకను చంపాయి. కంచ గచ్చిబౌలి మినీ ఫారెస్ట్‌ను రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా ధ్వంసం చేయడం వల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. వన్యప్రాణుల ఈ దారుణ హత్యపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు మొరుగుతూ.. దానిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను హెచ్‌సీయూ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది.. వెటర్నరీ ఆస్పత్రికి తరలించారు. జింకకు తీవ్ర రక్తస్రావం జరిగింది. దీంతో అది చనిపోయింది. ఇక చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆ జింకలను జనాలు చేరదీసి.. వాటికి నీళ్లను అందిస్తున్నారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జనాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి ముప్పు కలిగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తుతున్నారు.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్.గౌతంరావు

### ఈనెల 23న పోలింగ్..25 ఫలితాలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హైదరాబాద్ స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరును పార్టీ అధిష్టానం శుక్రవారం ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్.గౌతం రావు పేరును ఖరారు చేసింది బీజేపీ హైకమాండ్. ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీ ఎం.ఎస్ ప్రభాకర్ పదవీకాలం మే 1తో ముగియనుంది. దీంతో కొత్త ఎమ్మెల్సీ ఎన్నికకు ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికకు మార్చి 24న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. శుక్రవారం నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ. దీంతో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతం రావు పేరును ఖరారు చేసింది హైకమాండ్. మరికాసేపట్లో గౌతం రావు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఏప్రిల్ 7న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరుగనుండగా.. ఏప్రిల్ 9 నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఇక ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఏప్రిల్ 25న ఫలితాలను ప్రకటించనున్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజవర్గం ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల కావడంతో కోడ్ అమలులోకి వచ్చింది.

# గులాబీ నేతలతో దళపతి

### రజతోత్సవ సభ ఏర్పాటు.. కార్యక్రమాలపై దిశానిర్దేశం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నేతలతో మాజీ సీఎం , బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశం అయ్యారు. ఎర్రవల్లిలోని తన నివాసంలో బీఆర్ఎస్ నేతలతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ రజతోత్సవ కార్యక్రమాలపై బీఆర్ఎస్ నేతలతో చర్చించారు. వరంగల్‌లో ఏర్పాటు చేయబోయే మహాసభకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్యకర్తలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయట్లేదని..హామీలు అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నేతలకు కేసీఆర్ చెప్పినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలని ఎప్పటికప్పుడూ ఎంగడుతూ..ప్రజలకు అండగా ఉండాలని బీఆర్ఎస్ నేతలకు అధినేత కేసీఆర్ తెలిపినట్టు సమాచారం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు ఆదేశాలను బీఆర్ఎస్ నేతలు అధినేత కేసీఆర్‌కు దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. ఎమ్మెల్యేల అనర్హత అంశంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది.



# కంచ గచ్చిబౌలి భూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు

### సచివాలయంలో మంత్రుల కమిటీ భేటీ

### సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కార్యాచరణ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హెచ్‌సీయూ వివాదానికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై శుక్రవారం సచివాలయంలో మంత్రుల కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతికుమారి భేటీ అయ్యారు. ఇప్పటికే ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుంటామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. సీఎస్, రెవెన్యూ ,జీహెచ్ఎంసీ,అటవీ ,హెచ్ఎండీఏ ఇతర ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం అయ్యారు. ఒకటి రెండు రోజుల్లో విద్యార్థి సంఘాలు, పౌర సంఘాలు, పర్యావరణ వేత్తలతో మంత్రుల కమిటీ సమావేశం కానుంది. ఈ నెల 16 వరకు నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో నివేదిక తయారీపై సీఎస్ ఫోకస్ పెట్టారు. కంచ గచ్చిబౌలిలో ఎకో పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వ ఆలోచన చేస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంకు చెక్ పెట్టడంపై సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోమ శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సీఎస్ శాంతి కుమారి, అటవీ,రెవెన్యూ, హెచ్ఎండిఏ సమావేశమయ్యారు. ఈ భేటీలో ప్రధానంగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరుపుతున్నారు. శనివారం నుంచి మంత్రుల కమిటీ జేఏసీలతో సంప్రదింపులు జరపనుంది. ఈనెల 16 లోపు పూర్తి నివేదిక ఇవ్వాలని సీఎస్‌ను సుప్రీం కోర్టు కోరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నివేదిక కోసం సీఎస్ కసరత్తు మొదలుపెట్టారు. కాగా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధమవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం ఉదయం తీసుకెళ్లారు. దీనిని సుమోటోగా తీసుకుని అత్యవసరంగా విచారించాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వివాదాస్పద స్థలానికి స్వయంగా వెళ్లి.. పరిశీలించి.. మధ్యాహ్నం మూడున్నర గంటల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)ను ఆదేశించింది. అయితే, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, హైకోర్టు విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం.. నివేదిక వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచిద్దామంటూ బదులిచ్చింది. గడువులోపు నివేదిక అందడంతో గురువారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. "కంచ గచ్చిబౌలిలో పనులు జరుగుతున్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో లేదు. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలోనే ఉంది. పిటిషనర్లు గూగుల్ చిత్రాల ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. అది పారిశ్రామిక ప్రాంతం" అని నివేదించారు. ఆయన వాదనలతో విభేదించిన ధర్మాసనం.. అది అటవీ ప్రాంతమా? కాదా? అన్నది కాదని, అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. "హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో తీవ్ర ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంస కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా ఉన్నట్టుంది. రిజిస్ట్రార్ నివేదిక, చిత్రాల ప్రాథమిక పరిశీలన తర్వాత అక్కడ అడవి జంతువులు నివసించేందుకు అనువుగా ఉన్నట్టు అర్థమవుతోంది. అయినా.. అటవీ భూములను గుర్తించడానికి చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటు చేయని పక్షంలో ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని న్యాయస్థానం మార్చి 4వ తేదీనే తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అందుకనుగుణంగా తెలంగాణలోనూ అటవీ భూమి కోసం మార్చి 15న కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. అక్కడింకా అటవీ భూములను గుర్తించే చట్టబద్ధమైన కసరత్తు ప్రారంభం కాకుండానే చెట్లను నరికివేయడంలో ఆంతర్యమేమిటి?" అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు, మూడు రోజుల్లోనే వందెకరాల్లో చెట్ల నరికివేత ఎంతో తీవ్రమైన అంశమని వ్యాఖ్యానించారు. ఎవరు ఎంతటి స్థాయిలో ఉన్నా.. చట్టానికి అతీతులు కాదని వ్యాఖ్యానించారు. సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఆ మేరకు పిటిషన్ తయారు చేయాలని అమికస్ క్యూరీకి నిర్దేశించింది. మహారాష్ట్రలో చెట్ల నరికివేతపై దాఖలైన పిటిషన్‌పై ఇప్పటికీ విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు.

# కొనుగోలు కేంద్రాల వద్ద చర్యలు చేపట్టాలి

### అధికారులను ఆదేశించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలుగురాష్ట్రాలో నిన్న వర్షం బీభత్సం సృష్టించింది. ఇటు తెలంగాణ, అటు ఏపీలో వడగండ్లతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. వడండ్ల వాన దాటికి పలు ప్రాంతాల్లో పంటలు నీట మునిగాయి. కొన్ని ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి నివేదికను అందించాలని అగ్రికల్చర్ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం రాసులపై కప్పేందుకు కవర్లు లేక.. పలు ప్రాంతాల్లోని కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిచినట్టు తమ దృష్టికి వచ్చిందని మంత్రి అన్నారు. మార్కెట్‌లోకి వచ్చిన ధాన్యాం తడవకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మార్కెట్‌కు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడూ గోడౌన్‌లలోకి తరలించాలని ఆదేశించారు. రానున్న రోజుల్లోనూ రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో వర్షాల పట్లా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడూ పరిస్థితులను పరిశీలిస్తూ రైతులకు ఎలాంటి నష్టం లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# హిందువుల రక్షణపై దృష్టి పెట్టండి

### బంగ్లా నేతకు ప్రధాని

### మోడీ హెచ్చరిక లాంటి సూచన

బ్యాంకాక్, అక్షిత ప్రతినిధి :

బంగ్లాదేశ్‌లో హిందువుల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని భారత్ కోరింది. ఈ మేరకు థాయిలాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్‌తో భేటీలో నిర్మొహమాటంగా ఈ విషయం చెప్పారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి మహ్మద్ యూనస్, భారత ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. థాయ్‌లాండ్ బ్యాంకాక్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో ఇరువురు నాయకులు సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య సానుకూల, నిర్మాణాత్మక సంబంధం అవసరారన్ని ప్రధాని మోడీ యూనస్‌కి తెలియజేశారు. అదే సమయంలో పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడటాన్ని నివారించాలని కోరారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ విలేకరుల సమావేశంలో చెప్పారు. భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాల గురించి యూనస్ వ్యాఖ్యలు చేసిన కొన్ని రోజుల తర్వాత ప్రధాని మోడీ నుంచి యూనస్‌కి హెచ్చరిక లాంటి సూచన రావడం గమనార్హం. ఇటీవల ఈశాన్య రాష్ట్రాలలోకి మీ ప్రభావాన్ని విస్తరించాలని చైనాను యూనస్ కోరుతున్న వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. యూనస్ తీరుపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తాజాగా, మోడీ-యూనస్ భేటీలో బంగ్లాదేశ్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్ నిబద్ధతను ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. గతేడాది షేక్ హసీనా పదవి నుంచి దిగిపోయినప్పటి నుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. బంగ్లాదేశ్ వ్యాప్తంగా హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు జరిగాయి. ఈ దాడుల పట్ల భారత్ తన అభ్యంతరాన్ని బంగ్లాదేశ్‌కి తెలిపింది. దాడులను అడ్డుకోవాలని సూచించింది. ఈ భేటీలో ప్రజాస్వామ్య, స్థిరమైన, శాంతియుత, ప్రగతిశీల, సమ్మిళిత బంగ్లాదేశ్‌కు భారతదేశం మద్దతు ఇస్తుందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. బంగ్లాదేశ్‌తో సానుకూల మరియు నిర్మాణాత్మక సంబంధాన్ని ఏర్పరచుకోవాలనే భారతదేశం ఆకాంక్షను ప్రొఫెసర్ యూనస్ నొక్కిచెప్పారని మిస్రి అన్నారు. సరిహద్దు భద్రతపై ఇద్దరు నేతలు చర్చించారు. అక్రమ చొరబాటు-లను నిరోధించడానికి చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రధాని మోడీ చెప్పారు. బంగ్లాదేశ్ లోని హిందువులు సహా మైనారిటీ-ల భద్రతపై ప్రధాని తన ఆందోళన వ్యక్తం చేసినట్లు- మిస్రీ వెల్లడించారు.



# మెరుగైన విద్య మన టార్గెట్

### ఉత్తమ విద్య రూపకల్పన దిశగా అడుగులు


### క్షేత్రస్థాయి పరిశీలనతో పాలసీ రూపొందించాలి

### మేధావులు, అధికారులు, ఎన్జీవోలతో సమీక్ష

### కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సిఎం రేవంత్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యావ్యవస్థ రూపకల్పనకు ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమని సీఎం తెలిపారు. మనకు ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని సీఎం సూచించారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని,అదే సమయంలో అది ఆచరణకు దూరంగా ఉండకుండా చూసుకోవాలని సీఎం హితవు పలికారు.ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు.. తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ప్రాథమిక విద్య స్థాయిలో ఎలాంటి సంస్కరణలు అవసరమన్న అంశంపై చర్చించారు. జీవన ప్రమాణాలు పెంచే విధంగా విద్యావిధానం ఉండాలని అధికారులకు సూచించారు. భాషతోపాటు-, విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెరిగేలా ఈ పాలసీ ఉండాలన్నారు. ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఎంత ఖర్చయినా కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడబోదన్నారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సీఎం సూచించారు. వివిధ రాష్ట్రాల్లోని పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ప్రస్తుతం వరకు విద్యా వ్యవస్థలోని తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనా ధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ వివరించారు. విద్యా వ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు, చారకొండ వెంకటేష్, కె.జ్యోత్స్న శివారెడ్డి, పలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ పలు కీలక సూచనలు చేశారు. విద్యా వ్యవస్థలో 1960 నుంచి చోటు- చేసుకున్న మార్పులు ఏవిధంగా నష్టం కలిగించాయో వివరించారు. బోధన ప్రమాణాలు ఏవిధంగా ఉండాలన్న దానిపై పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు- సీనియర్ నేత కె.కేశవరావు కూడా కొన్ని సూచలను చేశారు. వీటన్నింటినీ క్రోడీకరిస్తూ ఆచరణయోగ్యమైన పాలసీని తయారు చేయాలని సీఎం విద్యాశాఖను ఆదేశించారు.





# విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే టాలెంటోత్సవ్





**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

విద్యార్థుల్లోదాగిఉన్నప్రతిభను,సృజనాత్మకతను వెలికి తీసి వారిని మరింత ప్రోత్సహించేందుకే సిటీ హైస్కూల్ లో టాలెంటోత్సవ్ ను నిర్వహించినట్లు సిటీ విద్యాసంస్థల చైర్మన్ ఆర్.ప్రకాష్ రెడ్డి, తెలిపారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలోని సిటీ హైస్కూల్ లో టాలెంటోత్సవ్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు.విద్యార్థి దశ నుంచే స్వీయ క్రమ శిక్షణ కలిగి ఉంటే ఏ రంగంలోనైనారాణించవచ్చనిఅన్నారు.విద్యార్థులవినూత్నఆలోచనలను ప్రోత్స హిస్తూ, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలాతమపాఠశాలలో వివిధకార్యక్ర మాలనునిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభను చాటేందుకు టాలెంటోత్సవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.ఈ వేడుకలలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మురళీధర్, సిటీ ఎలైట్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.కిరణ్ కుమార్, న్యూ విజన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సుకృతారెడ్డి, ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వన్ నేషనల్ వన్ ఎలక్షన్ కార్యక్రమంకి అనూహ్య ప్రజా స్పందన ..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

మియాపూర్ పూర్ డివిజన్ పరిధిలో పి.ఏనగర్ మక్త విలేజ్ వన్ నేషనల్ వన్ ఎలక్షన్ కార్యక్రమం లో సీనియర్ నాయకులు శ్రీను, జాజి రావు, రాము ఆధ్వర్యంలో స్థానిక కాలనీవాసులు పాల్గొనడం జరిగింది ప్రజల నుంచి ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ బిజెపి నాయకులు కలివేములమనోహర్ ,మాణిక్యరావు, గుండె గణేష్ ముదిరాజ్ మరియు వన్ నేషనల్ వన్ ఎలక్షన్ కన్వీనర్ మియాపూర్ డివిజన్ సి. కిరణ్ కుమార్ రెడ్డి జాజి రావు, శీను శ్రీధర్ రెడ్డి, శ్రీధర్, సోను, అనిల్ మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

# ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలో ఎలిమినేడు ప్రాథమిక పాఠశాల ( హరిజనవాడ ) ప్రభంజనం



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

ఇబ్రహీంపట్నం మండల పరిధిలో ఎలిమినేడు ప్రాథమిక పాఠశాల హరిజనవాడలో ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాలలో 4వ తరగతి చదువుతున్న 6 మంది విద్యార్థులకు మొదటి విడత ఫలితాల్లో నలుగురు విద్యార్థులు గురుకుల సీట్లు సాధించారు. మిగతా ఇద్దరికీ రెండో విడత ఫలితాల్లో సీట్లు సాధించే అవకాశం ఉంది అని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అన్నారు. సీట్లు సాధించిన వారిలో పొగాకు ప్రజ్వల, ( నల్లకంచె), జోగు సుప్రీత్ రామ్ ( నాదర్గుల్), దండు శివప్రసాద్ ( హయత్ నగర్ ), ఏర్పుల రిషిత ( జంగంమెట్ ) గురుకులాలలో సీటు సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలమండల శ్రీనివాసులు, ఉపాధ్యాయురాలు సంతోషిని, గ్రామస్తులు అభినందించారు.

# స్మార్ట్ కిడ్జ్ లో సంబురం గా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**-జాతీయ సైన్స్, మ్యాథ్స్, రంగోత్సవ్ విజేతలకు బహుమతుల ప్రధానం**





**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం ఐదో తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు సంబురంగా నిర్వహించారు. పాఠశాలలో ఐదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు. నర్సరీ తరగతి నుంచి 5వ తరగతి వరకు గత ఎనిమిది సంవత్సరాలుగా తమ పాఠశాలలో విద్యను అభ్యసించి ఐదవ సంపూర్ణ విద్యాభ్యాసాన్ని ముగించుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ ఉత్సవంలో సాంప్రదాయ సిద్ధంగా పట్టాలను అందించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాల నిర్వహించిన దశాబ్ద కాలంలో విద్యార్థులకు బాల్య విద్యాభ్యాసాన్ని శతాబ్ది కాలం గుర్తుండేలా విద్యార్థులను ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. తమ పాఠశాలలో నర్సరీలో చేరి ప్రస్తుతం ఐదవ తరగతి విద్యాభ్యాసాన్ని ముగించుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించడం వారికి చిరస్థాయిలో గుర్తుండేలా చేస్తున్నదని పేర్కొన్నారు.తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల విద్యను సహా పాఠ్యాంశాల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక విద్యా ప్రణాళికతో కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.అనంతరం జాతీయ సైన్స్ మ్యాథ్స్ ఒలంపియాడులో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అందజేశారు. రంగోత్సవ్ సెకండ్ లెవెల్ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

# భవిష్యత్తు లో రోబోలు చేసే పనులు ఎంతో ఉపయోగం

వరంగల్, అక్షిత బ్యూరో:

రోబోలు విస్తృతంగా ఉపయోగపడుతున్నాయని డాక్టర్ ఎండి అసీం ఇక్బాల్ అన్నారు. నగరంలోని ఒయాసిస్ పబ్లిక్ స్కూల్లో శుక్రవారం అన్యువల్ రోబోటిక్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఎండి అసీం ఇక్బాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మానవులు చేసేందుకు సాధ్యం కానీ పనులలో అనగా బాగా అపరిశుభ్రమైన, ప్రమాదకరమైన మొండి పనులు చేసేందుకు వీటిని ఉపయోగిస్తున్నారు ఉత్పాదక శాస్త్ర చికిత్స ఆయుధ తయారీ ప్రయోగశాల పరిశోధనలు వినియోగదారులు పారిశ్రామికవేత్తలను భారీ స్థాయిలో తయారుచేసే కార్యకలాపాలకు రోబోలను విస్తృతంగా ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ డాక్టర్ జెఎస్ పరంజ్యోతి. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎత్తున పాల్గొన్నారు.



# పరకాల పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి





**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శుక్రవారం పరకాల డివిజన్ పరిధిలోని పరకాల పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా పరకాల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, పరకాల ఏసీపీ సతీష్ బాబు, ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్ పాల్గోన్నారు.

# విద్యార్థులకు క్రీడా వస్తువులు అందజేత

**- చదువుతోపాటు**

**క్రీడారంగంలో రాణించాలి**

**- గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి**

**దుబ్బాక అక్షర ప్రతినిధి:**



సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆట వస్తువుల కొరత ఉందని తెలిసిన ఎన్ ఆర్ ఐ ఉదారత చాటుకున్నారు. కేజీవీబీలో ఆట వస్తువులు లేవని రాయపోల్ ఎస్సై రఘుపతి కి ప్రిన్సిపల్ తెలియజేశారు. ఎస్సై ద్వారా విషయం తెలుసుకున్న ఆయన స్నేహితురాలు సిహెచ్ ప్రశాంతి రెడ్డి (అమెరికాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్) వెంటనే స్పందించి పదివేల విలువైన ఆట వస్తువులను పంపించారు. ఆటవస్తులను గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ఆటవస్తులను పంపించిన ప్రశాంతి రెడ్డిని ఏసిపి అభినందించారు. చదువుతోపాటు ఆటల్లో కూడా పాల్గొని విద్యార్థులు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని ఏసీపీ పురుషోత్తం రెడ్డి సూచించారు. విద్య నేర్చుకోవడంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. పిల్లలకు ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే డయల్ 100 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మహిళలు, బాలికల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మంచిగా చదువుకొని ఉన్నంత స్థానాల్లో స్థిరాపడాలని, తల్లిదండ్రులు ఆశయాలు నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోలు ఎస్సై రఘుపతి, పోలీస్ సిబ్బంది, కస్తూర్బా పాఠశాల ఎస్ఓ సుగంధ లత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నర్మెట లో దద్దరిల్లిన జై భీమ్ నినాదం...

నంగునూర్, అక్షిత ప్రతినిధి:

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదన్ తో జరుగుతున్న పాదయాత్ర లో ముఖ్య అతిథి గా పాల్గొన్న సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ రాజ్యాంగం ను రక్షించుకొనే భాద్యత అందరిపై ఉందన్నారు. రెండో రోజు ఏఐసీసీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సిద్దిపేట నియోజకవర్గం లో నంగునూర్ మండలం నర్మెట గ్రామం లో జై బాపు, జై భీమ్, జై స%శీ%విధాన్ పేరుతో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలతో పాదయాత్ర ను చేశారు. ఈ సందర్భంగా పూజల హరి కృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల రాజ్యాంగంను రచించిన అంబేద్కర్ పట్ల, జాతిపిత మహాత్మ గాంధీ పట్ల కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును విమర్శించారు. కాంగ్రెస్ ఐడియాలజీ, అంబేద్కర్ ఐడియాలజీ, మహాత్మా గాంధి ఐడియాలజీ ఒక్కటేనని బీజేపీకేంద్రం ప్రభుత్వం భారత రాజ్యాంగం ను సవరించాలని చూస్తుందన్ని దినిని అందరు ఖండించాలని కోరారు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు తప్పట శంకర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రాష్ట్ర పీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, బొమ్మల యాదగిరి, ఎల్లం యాదవ్, డీసీసీ మహిళా అధ్యక్షులు లక్ష్మి, రాజబహదూర్ రెడ్డి, ఎండీ.ఇమ్రాన్,జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సాదుల.పవన్ కుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు మోతకానీ కనకయ్య ,రైతు కిసాన్ సెల్ అధ్యక్షులు కొమ్మూరి రాజిరెడ్డి కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# గంజాయి కేసుల్లో మూలాలకు వెళ్ళి నేరస్తులను అరెస్టు చేయాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గంజాయి కేసుల్లో రవాణాకు పాల్పడే వ్యక్తులను మాత్రమే కాకుండా గంజాయిని అందించేవాడితో పాటు దానిని స్వీకరించే వ్యక్తులను అరెస్టు చేయాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. ఫిబ్రవరి నెల సంబంధించి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండిరగ్‌లో వున్న కేసులను సమీక్ష జరిపడంతో పాటు పెండిరగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో



పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్ పిలిపించడం కాకుండా, అధికారులు రౌడీ షీటర్లను వ్యక్తిగతం కలుసుకోవడం లేదా పరిసరాల్లో వుండే వారి నుండి రౌడీ షీటర్ ప్రస్తుత స్థితిగతులను అరా తీయాలని, ఆస్తి నేరాలకు సంబంధించి అధికారులు జైలు నుండి విడుదలయ్యే నిందితుల సమాచారాన్ని సేకరించాలని, ఈ ఆస్తి నేరాల్లో పోలీస్ హట్ స్పాట్‌లుగా గుర్తించి, అధికంగా నేరాలు జరిగే ప్రాంతాల్లో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా నిర్వహించడంతో పాటు, ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ పోలీసులతో పాటు పోలీస్ స్టేషన్ అధికారులు సైతం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని. పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ తప్పనిసరిగా కేసులను నమోదు చేయాలని, ప్రధానంగా ప్రజావాణి నుండి ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్, అంకిత్‌కుమార్, జనగాం ఏఎస్పీ చైతన్య, ఏ.ఎస్పీ మనాన్‌భట్, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# స్థానిక సంస్థలను దెబ్బతీస్తున్న కూటమి ప్రభుత్వం

**చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా రాష్ట్రంలో స్థానిక సంస్థల పట్ల వైసిపి ప్రభుత్వం అనుసరించిన వివక్షాపూరిత ఆర్థిక దౌర్జన్యాన్ని తీవ్రంగా విమర్శించారు. నిధులు ఇవ్వకపోగా స్థానిక సంస్థల కొద్దిపాటి పన్నుల ఆదాయాన్ని, కేంద్ర ఆర్థిక సంఘం నిధులను బలవంతంగా తన ఖజానాకు తరలించుకొని స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని ప్రచారం చేశారు. టిడిపి-జనసేన కూటమి అధికారంలోకి వస్తే ఈ విధానాన్ని వీడి స్థానిక సంస్థల పరిధిలోని పన్ను, పన్నేతర ఆదాయాలను ఆ సంస్థలే వినియోగించుకునేలా చూస్తామని%ా%అలాగే రాష్ట్ర బడ్జెట్ నుండి నిధులు, గ్రాంట్లు ఇచ్చి వాటిని బలోపేతం చేస్తామని వాగ్దానం చేశారు. కానీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానానికి తిలోదకాలిచ్చి, స్థానిక సంస్థల ఎడల గత వైసిపి ప్రభుత్వం అనుసరించిన చర్యలనే కొనసాగించడం ఆందోళన కలిగిస్తున్నది.ఇటీవల స్థానిక సంస్థల పరిధిలో వున్న వృత్తి పన్నును కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా రాష్ట్ర ఖజానాకు తరలించుకు పోయింది. ఇప్పటి వరకు విశాఖపట్నం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లు తమ పరిధిలో వృత్తి పన్నును అవే వసూలు చేసుకొని వినియోగించుకుంటున్నాయి.**



అలాగే ఇతర మున్సిపల్ నగరాలు, పట్టణాలు, గ్రామ పంచాయతీల పరిధిలోని వృత్తి పన్నును వాణిజ్య పన్నుల శాఖ వసూలు చేసి ఆ యా స్థానిక సంస్థలకు జమేస్తున్నాయి. గత వైసిపి ప్రభుత్వ కాలంలో విశాఖ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లు మినహా మిగిలిన స్థానిక సంస్థల్లో వసూలైన వృత్తి పన్నును ఆ యా సంస్థలకు తిరిగి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వమే దౌర్జన్యంగా రాష్ట్ర అవసరాలకు వినియోగించుకుంది. ఈ చర్యను ప్రతిపక్షంలో ఉండగా టిడిపి తీవ్రంగా వ్యతిరేకించింది.గత వైసిపి ప్రభుత్వం దౌర్జన్యంగా గుంజుకున్న ఈ వృత్తి పన్నును%ా%టిడిపి-జనసేన కూటమి ప్రభుత్వం ఇప్పుడు జీవో 63 ద్వారా చట్టబద్ధం చేసి%ా%స్థానిక సంస్థల ఆదాయానికి గండి కొట్టింది. ముఖ్యంగా ఈ జీవోతో విశాఖ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లు వృత్తి పన్ను వసూలు చేసుకొని వినియోగించుకునే హక్కు కోల్పోతున్నాయి. దీనివల్ల విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఏడాదికి సుమారు రూ.60 కోట్లు, విజయవాడ రూ.15 కోట్లు ఆదాయాన్ని నష్టపోతున్నాయి. అలాగే ఇక శాశ్వతంగా స్థానిక సంస్థలకు చెందిన వృత్తి పన్ను రాష్ట్ర బడ్జెట్‌కు బదిలీ అయ్యి రాష్ట్ర ప్రభుత్వం తన అవసరాలకు వినియోగించుకుంటుంది.వాస్తవంగా స్థానిక సంస్థల పరిధిలో ఉండే ఉద్యోగులు, వృత్తి, వ్యాపార, వాణిజ్య, కాంట్రాక్టర్లుగా ఉండే వారి నుండి వృత్తి పన్నును స్థానిక సంస్థలు వసూలు చేసుకునేవి. అయితే స్థానిక సంస్థలు ఈ పన్నును స్వతంత్రంగా వసూలు చేసుకునేందుకు అవసరమైన యంత్రాంగం లేకపోవటం వల్ల వాణిజ్య పన్నుల శాఖ వసూలు చేసి ఆ సొమ్మును స్థానిక సంస్థలకు చెల్లించేలా చేస్తున్నారు. నెలకి రూ.15 వేల నుండి రూ.20 వేల మధ్య ఆదాయం వచ్చే ఉద్యోగులకు, వృత్తి చేసుకునే వారికి నెలకు రూ.150, రూ.20 వేలు పైబడి వచ్చే వారికి రూ.200 చొప్పున వృత్తి పన్ను వసూలు చేస్తారు. అలాగే ఏడాదికి రూ.25 లక్షలకు పైబడి వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపార, వాణిజ్య, ఇతర డాక్టర్లు, లాయర్లు వంటి వారికి నెలకి రూ.2500 వృత్తి పన్ను విధిస్తున్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం దీనిని రాష్ట్ర పరిధిలోకి తీసుకెళ్లడంతో పాటు వృత్తి పన్నును పెంచటంతో పాటు దీనిని అన్ని తరగతులకు, చివరికి అసంఘటిత కార్మికులు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను సైతం ఈ పన్ను పరిధిలోకి తీసుకు రావటానికి ప్రయత్నం చేస్తున్నది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ.1000 కోట్లు పైగా ప్రజలపై భారం మోపి ఆ ఆదాయాన్ని తన అవసరాలకు వినియోగించుకోవాలన్నదే ప్రభుత్వ కుట్ర.గడిచిన పది నెలల కాలంలో కూడా మాటలే తప్ప స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు, గ్రాంట్లు ఇవ్వలేదు. గత ఆగస్టు 15 స్వాతంత్ర్య వేడుకలకు అయ్యే ఖర్చును చిన్న పంచాయతీలకు రూ.10 వేలకు, పెద్ద పంచాయతీలకు రూ.25 వేల వరకు పెంచుతూ జీవో ఇచ్చి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఏదో స్థానిక సంస్థలకు నిధులిచ్చినట్లు ప్రచారం చేసుకున్నారు. పెంచిన సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం నిధుల రూపంలో మంజూరు చేస్తుందని అన్ని పంచాయతీలు ఎదురుచూశాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం తన ఖజానా నుండి డబ్బు మంజూరు చేయలేదు. గ్రామ స్థానిక సంస్థల అకౌంట్లలో ఉండే సొంత సొమ్ములో ఈ వేడుకల నిర్వహణకు జీవోలో పేర్కొన్నట్లు ఉపయోగించుకోవచ్చని ఆదేశాలు జారీ చేశారు.కూటమి ప్రభుత్వ వచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం దగ్గరున్న స్థానిక సంస్థల సొమ్మును తిరిగి ఇవ్వకుండా గత వైసిపి ప్రభుత్వం వలే వాడుకుంటున్నది. ఉదాహరణకు భూములు, భవనాలు అమ్మకాలు కొనుగోళ్లపై వసూలు చేసే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ చార్జీలపై విధించే చార్జీలను స్థానిక సంస్థలకు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బంది పెడుతున్నది. ఈ సర్ చార్జీ స్థానిక సంస్థలకు చెందినది. విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌కి చెందిన సర్‌చార్జీ సొమ్ము సుమారు రూ.85 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది వాడుకుంది. ఇలా అన్ని స్థానిక సంస్థలకు చెందిన సర్ చార్జీ సొమ్ము సుమారు రూ. 800 కోట్లు పైనే ఉంటుంది. అంతేగాక పెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌ల వివిధ పన్ను ఆదాయాలు, కేంద్ర గ్రాంట్లు, పథకాల నిధులు ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా సకాలంలో ఇవ్వడంలేదు. విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌కి చెందిన స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ సర్‌చార్జీ, స్మార్ట్ సిటీ నిధులు, కేంద్ర ఆర్థిక సంఘం నిధులు, ఆస్తి పన్ను, బిల్డింగ్ లైసెన్స్ చార్జీలు వంటి ఆదాయాలు సుమారు 2024-25 ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.780 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. నేటికీ ఇవ్వలేదు. సి.ఎఫ్.ఎం.ఎస్ ని రద్దు చేశామని చెప్పినా స్థానిక సంస్థల ఆదాయాలను రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా వినియోగించుకోవడం ఆగలేదు. పైపెచ్చు 2024-25 బడ్జెట్‌లో గాని 2025-26 బడ్జెట్‌లో గాని స్థానిక సంస్థలకు తలసరి గ్రాంట్లు, అభివృద్ధి నిధులు, గ్రాంట్లు, గత రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన అరకొర నిధులను సైతం కేటాయించకుండా దుర్మార్గంగా వ్యవహరించింది.ఒకవైపు స్థానిక సంస్థల పన్ను, పన్నేతర ఆదాయాలను తన పరిధిలోకి ఏకపక్షంగా బదిలీ చేసుకుంటూ రెండో వైపు ఆస్తి పన్నుపై ఒత్తిడి చేస్తున్నది. ఆస్తి పన్నే ప్రధాన ఆదాయ వనరుగా స్థానిక సంస్థలను పరిమితం చేస్తున్నది. అందువల్లే గత ఎన్నికల్లో కూటమిని గెలిపిస్తే ఆస్తి విలువ ఆధారిత ఆస్తి పన్ను సమీక్ష చేసి మార్పు చేస్తామని, ప్రతి ఏడాది 15 శాతం ఆస్తి పన్ను పెంచే విధానాన్ని రద్దు చేస్తామని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని వమ్ము చేసింది. వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన ఆస్తి పన్ను విధానాన్నే కొనసాగిస్తూ ప్రజలపై తీవ్ర ఆస్తి పన్ను భారాన్ని మోపుతున్నది.స్థానిక సంస్థలకు కేంద్ర ఆర్థిక సంఘం నిధులతో పాటు రాష్ట్ర ఆర్థిక సంఘం ఇచ్చే నిధులు చాలా ముఖ్యమైనది. కాని మన రాష్ట్రంలో గడిచిన 30 ఏళ్ళ నుండి పాలకులు రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని సకాలంలో నియమించడంలేదు.

## పేదల పక్షపతి కాంగ్రెస్ ప్రభుత్వం...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం రోజున బచ్చన్నపేట మండలం లోని అలింపూర్ గ్రామం లో అలింపూర్ మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మాసూద్ అధ్వర్యంలో... సన్న బియ్యం పంపిణి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చౌక ధరల దుకాణలలో సన్న బియ్యం పంపిణి ఎంతో ప్రతిష్టత్మాకంగా ప్రారంభించి... పేదల సన్న బియ్యం బువ్వ తినే ఆలోచన ఎంతో మంచిదని ఎంచుకున్నారు. ఉరూర సన్న బియ్యం పండుగలు ఎంతో సంతోషంగా జరుగుతున్నాయని అన్నారు. డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చోరువాతో ఊరురా అభివృద్ధి పనులు జరుగుతున్నాయాన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు పాకాల కరుణాకర్, ఉపాధ్యక్షులు పాపయ్య, యాదగిరి కొడవటూర్ దేవస్థాన కమిటీ డైరక్టర్ మంతపురి రాములు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెదపాటి కరుణాకర్, పరమేశ్వర్, గందమల శ్రీనివాస్, ఎలికట్టే పుష్ప, మైనారిటీ నాయకులు నజీర్, డీలర్ ఐలమ్మ కనకయ్య, పంచాయితీ కార్యదర్శి రేవతి కారోబార్ మురళి, గ్రామస్థులు నర్సిములు, యాదయ్య, దాసు కరుణాకర్, సుధాకర్ పాల్గొన్నారు.

## అద్దంకి దయాకర్ కు జన్మ దిన శుభాకాంక్షల వెల్లువ...

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

సామాజిక ఉద్యమ నేత తెలంగాణ శాసన మండలి సభ్యులు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్న జన్మదిన సందర్భంగా మియాపూర్ డివిజన్ నాయకులు మనేపల్లి సాంబశివరావు, కృష్ణ గౌడ్, రామకృష్ణ, కిషోర్, పట్టాభి, సరస్వతీ, మాధవి రెడ్డి, ఇస్మాయిల్, కలసీ శాలువాతో సత్కరించి పుష్పగుచ్చమిచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



# గ్రూప్ ఒన్ అధికారిగా మెరిసిన యువ విద్యార్థిని

## తొలి ప్రయత్నంలో విజయం కలెక్టర్ కావడమే లక్ష్యం జువేరియా

**మిర్యాలగూడ ఏప్రిల్ 4 అక్షిత ప్రతినిధి :**

పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చనీ ముఖ్యంగా ఉన్నత స్థాయి ఉద్యోగాన్ని పొందాలంటే ఎంతో శ్రమపడాలి. లక్ష్యం, పట్టుదల, ఏకాగ్రతతో ముందుకు సాగినప్పుడే ఏదైనా సాధించవచ్చని ఓ యువ విద్యార్థిని నిరూపించింది. డిగ్రీ పూర్తి కాగానే గ్రూప్-1నోటిఫికేషన్ పడగా దానికి దరఖాస్తు చేసుకోనిసొంతంగా సిద్ధమై మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించి తోటి అభ్యర్థులకు స్ఫూర్తిగానిలిచారు. ఇష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని నిరూపించింది. అనుకున్న లక్ష్యాన్ని చేరేందుకు పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో కలెక్టర్ అయి పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని పేర్కొంది.నల్లగొండ మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డ కు చెందిన చిరువ్యాపారి ఎండి.మౌజంఅలీ, అమీనాబి రెండవ కుమార్తె జువేరియా ఇటీవల ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో 465.5 మార్కులతో మల్టీ జోన్-2లో162వ ర్యాంకు, బీసీ-ఈ కేటగిరిలో ఆరో ర్యాంకుసాధించింది. పట్టణబంగారుగడ్డలో కైరలి స్కూల్‌లో1నుండి 7వతరగతి, 8-10వ తరగతిలో చైతన్యనగర్‌లోని ఆదిత్య స్కూల్‌లో చదవగా, ఎస్‌ఎస్సిలో 10జీపీఏ సాధించింది. కేఎల్ఎన్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో 989 మార్కులు సాధించిటాప్ ర్యాంకర్‌గా నిలిచింది. ఆమె సాధించినమార్కులకు గాను 2020-23లో కేంద్ర ప్రభుత్వం నుండి సం వత్సరానికి రూ.1లక్ష చొప్పున మూడు సంవత్సరాల డిగ్రీకి రూ.3లక్షలు మెరిట్ స్కాలర్‌షిప్ పొందారు. 2023లోహైద్రాబాద్ కోఠి ఉమెన్స్ కళాశాలలో బీఎస్సీ (మ్యాథ్స్,స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్) పూర్తి చేసుకోని అత్యుత్తమ ఫలితాలు సాధించి యుజీసీ ఛైర్మన్ జగదీష్ కుమార్ చేతుల మీదుగా గోల్డ్‌మెడల్ తీసుకుంది. 2024లో గ్రూప్-1 నోటిఫికేషన్ పడగా దరఖాస్తు చేసుకోని ప్రిపేర్ అయింది. మౌజం అలీ మొదటి కుమార్తె సుమయ్య పర్వీన్ ఇంటర్మీడియట్ పూర్తి కాగానే టీటీసీ ద్వారా డీఎస్సీ రాసి ఉర్దూ మీడియంలో జిల్లా మొదటి ర్యాంకు సాధించి ప్రస్తుతం కోదాడ ఉర్దూ మీడియం పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తుంది.

### సొంతంగానే పరీక్షకు సిద్ధం

గ్రూప్స్‌కు ప్రిపేర్ అయ్యే వారు ఆయా కోచింగ్‌సెంటర్లలో సుదీర్ఘంగా కోచింగ్ తీసుకుంటారు. కాని జువేరియా ఎలాంటి కోచింగ్ తీసుకోకుండానేసొంతంగానే సిద్ధమై మొదటి ప్రయత్నంలోనేగ్రూప్-1 ఉద్యోగాన్ని సాధించింది. 465.5 మార్కులతో మల్టీజోన్‌లో 6వ ర్యాంకు, బీసీ-ఈ కేటగిరిలో వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 162వ ర్యాంకు సాధించింది. రోజుకు 12-14గంటలపాటు నిరంతరం చదవడం, ఇంట్లో కూర్చొనే చోట హాల్‌లో, బెడ్‌రూమ్‌లో, కిచెన్‌లో తమకు అవసరమైన మెటీరియల్‌ను చాట్‌లోపొందుపరుచుకోని బెడ్ రూం, డ్రాయింగ్ రూం గోడలకు అంటించి నిత్యం చూస్తు ఉండేది. కూర్చున్న, నిలచి ఉన్న ఆ చాట్‌లను చూసుకోని అందులో ఉన్న విషయాలను ఒకటికి రెండుసార్లు నెమరువేసుకునేది. దీనికి తోడు యూట్యూబ్, నెట్ ద్వారాఅవసరమైన సమాచారాన్ని సేకరించుకోని సిద్ధమయ్యారు. మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించి గ్రూప్-1 యువ అధికారిగా నిలిచింది.



### కలెక్టర్ కావాలని ఉంది...

చిన్నప్పటి నుండే కలెక్టర్ కావాలని ఉందని జువేరియ అన్నారు. గ్రూప్-1 సాధించడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు.ముఖ్యంగా చదవాలనే తపన, ఇష్టం, పట్టుదల గ్రూప్-1 సాధించేందుకు ఎంతో ఉపయోగపడిందన్నారు. డిగ్రీ పూర్తయ్యే వరకు గ్రూప్స్ రాస్తానని అనుకోలేదన్నారు. డిగ్రీ పూర్తికాగానేనోటిఫికేషన్ రాగానే దరఖాస్తు చేసుకున్నానని వెంటనే దానికి అవసర మెటీరియల్‌ను యూట్యూబ్, నెట్ ద్వారా సేకరించుకున్నాను. ఆయా మెటీరియల్స్‌ను హైద్రాబాద్ నుంచి తెప్పించుకోని రోజుకు 12నుంచి 14గంటలు చదివానన్నారు. కలెక్టర్ అయి పేద ప్రజలకు సేవలు అందిస్తానన్నారు. నా విజయం వెనుక నా తల్లిండ్రుల ప్రోత్సాహం ఉంది.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



## చేయాల్సిన టైమ్‌లో నేను అన్నీ చేశాను

### ముంబయి స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ

**అక్షిత ప్రతినిధి :**

2025 ఐపీఎల్?లో ముంబయి ఇండియన్స్- లఖ్?నవూ సూపర్ జెయింట్స్ జట్లు శుక్రవారం తలపడనున్నాయి. ఈ మ్యాచ్?కు లఖ్?నవూ ఎకాన స్టేడియం వేదిక కానుంది. మ్యాచ్? కోసం ఇరు జట్ల ప్లేయర్లు ప్రాక్టీస్ చేస్తున్నారు. ఈ క్రమంలో లఖ్?నవూ జట్టు బౌలింగ్ కోచ్ జహీర్ ఖాన్?తో ముంబయి స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ మాట్లాడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. ఇందులో రోహిత్ సీరియస్?గానే మాట్లాడుతున్నట్లు కనిపిస్తోంది.



'చేయాల్సిన టైమ్?లో నేను అన్నీ చేశాను. ఇప్పుడు నేను ఏమీ చేయాల్సిన అవసరం లేదు' అని రోహిత్ జహీర్?తో అన్నాడు. అయితే ఈ మాటలు ముంబయి మేనేజ్?మెంట్?ను ఉద్దేశించే అన్నాడని నెటిజన్లు భావిస్తున్నారు. కెప్టెన్?గా ఉన్నప్పుడు జట్టుకు చేయాల్సిందంతా చేసేశాడు. ఇప్పుడు తాను ఏం చేయాల్సిన అవసరం లేదని జహీర్?తో చెప్పాడని అభిప్రాయపడుతున్నారు. కెప్టెన్సీ బాధ్యతలు లేవు కాబట్టి బ్యాటింగ్ మాత్రమే తన పని అంటున్నాడని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. అయితే 2024 సీజన్?కుగానూ రోహిత్ శర్మ స్థానంలో హార్దిక్ పాండ్యను ముంబయి మేనేజ్?మెంట్? కెప్టెన్?గా నియమించింది. అప్పట్లో దీనిపై రోహిత్ అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. దీంతో రోహిత్ ముంబయి జట్టును వీడతాడని ప్రచారం జరిగింది. కానీ, 2025 ఐపీఎల్?కు రోహిత్?ను ముంబయి 16.30 కోట్లకు రిటైన్ చేసుకుంది.

# రేర్ టాలెంట్ బౌలర్ కమిందు మెండిస్

**అక్షిత ప్రతినిధి :**





ఐపీఎల్లో గురువారం మ్యాచ్ లో అద్భుతం చోటు చేసుకుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ అరంగేట్ర ఆటగాడు, కమిందు మెండిస్ జాదూ చేశాడు. శ్రీలంకకు చెందిన ఈ ఆల్ రౌండర్ కు విశేష ప్రతిభ ఉంది. రెండుచేతులతోనూ స్పిన్ వేయగల నైపుణ్యం అతని సొంతం. తాజాగా కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్ లో తన మాయజాలాన్ని ప్రదర్శించాడు. అలాగే ఒక్క ఓవర్ వేసి అంగ్ క్రిష్ రఘువంశీ వికెట్ ను కూడా సాధించాడు. ఇంటర్నేషనల్ క్రికెట్లో ఎప్పటి నుంచో ఇలా రెండు చేతులతో వేస్తున్న కమిందు.. ఐపీఎల్లో మాత్రం తొలిసారి తన ఘనతను ప్రదర్శించాడు. ఇక ఇన్నింగ్స్ 13వ ఓవర్ వేసిన కమిందు.. లెఫ్ట్ హేండ్ బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ కు కుడి చేతితోనూ, రఘువంశీకి ఎడమ చేతితోనూ బౌలింగ్ చేసి సానుకూల ఫలితాన్ని పొందాడు. ఇలా రెండు చేతులతోనూ బౌలింగ్ చేయడాన్ని అంబిడక్ట్రస్ బౌలింగ్ అని అంటారు. అయితే ఈమ్యాచ్ లో సన్ కెప్టెన్ పాట్ కమిన్స్ కేవలం ఒక్క ఓవర్ మాత్రమే కమిందుకు ఇవ్వడం విశేషం. ఇక కమిందు రెండు చేతులతోనూ బౌలింగ్ చేస్తున్న వీడియో తాజాగా వైరలైంది. ఇదేప్పుడు తాము చూడలేదని, కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లు విపరీతంగా నెటిజన్లు చేస్తున్నారు. ఇక ఈ మ్యాచ్ లో తన బ్యాటింగ్ ప్రతిభను కూడా కమిందు చాటుకున్నాడు. మూడు వికెట్లు పడటంతోనే ఇన్నింగ్స్ మూడో ఓవర్లోనే తను బ్యాటింగ్ కు వచ్చాడు. ఆ తర్వాత తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి (19)తో 35 పరుగుల మంచి భాగస్వామ్యం ఏర్పాటు చేశాడు. ఇక కుదురుకున్నాక రెండు భారీ సిక్సర్లు కూడా బాదాడు. మొత్తానికి 20 బంతుల్లో 27 పరుగులు చేసిన కమిందు.. ఒక ఫోర్, రెండు సిక్సర్లును తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో తను ఔటయ్యాడు. ఆల్ రౌండర్ గా తనకు మంచి భవిష్యత్తు ఉందని అభిమానులు పేర్కొంటున్నారు. తనకు తరచూ తుదిజట్టులో చోటు కల్పించాలని సూచిస్తున్నారు. గత సీజన్ లో సంచనల బ్యాటింగ్ తో అల్లాడించిన సన్.. ఈ సీజన్ లో చతికిల పడుతోంది. తాజాగా వరుసగా మూడో మ్యాచ్ లో బ్యాటింగ్ వైఫల్యంతో ఓటమిపాలైంది. తొలుత బౌలింగ్ లో భారీ పరుగులు సమర్పించుకున్న సన్.. ఆ తర్వాత బ్యాటింగ్ లోనూ తేలిపోయింది. దీంతో డిఫెండింగ్ చాంపియన్స్ కోల్ కతా నైట్ రైడర్స్ చేతిలో 80 పరుగులతో ఓటమి పాలైంది. గురువారం జరిగిన మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 200 పరుగులు చేసింది. స్టార్ ఆల్ రౌండర్ వెంకటేశ్ అయ్యర్ (60)తో విధ్వంసం సృష్టించాడు. బౌలర్లలో మహ్మద్ షమీ (1-29) పొదుపుగా బౌలింగ్ చేశాడు. అనంతరం ఛేదనలో సన్ రైజర్స్ 16.4 ఓవర్లలో 120 పరుగులకు ఆలౌటైంది. హెన్రిచ్ క్లాసెన్ (21 బంతుల్లో 33, 2 ఫోర్లు, 2 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన వైభవ్ అరోరా 3 టాప్ వికెట్లతో సత్తాచాటాడు., వరుణ్ చక్రవర్తి కూడా మూడు కీలక వికెట్లతో ఆకట్టుకున్నారు. ఈ ఫలితంలో హ్యాట్రిక్ పరాజయాలను సన్ నమోదు చేసింది. పట్టికలో పదోస్థానానికి దిగజారింది. ఇక తమ తర్వాతి మ్యాచ్ ను హైదరాబాద్ లో గుజరాత్ టైటాన్స్ తో ఆదివారం (ఈనెల 6న) సన్ ఆడబోతోంది.



# మోదీ దౌత్యం ఫెయిల్..

## ట్రంప్‌ను స్వయంగా వెళ్లి కలిసినా ఫలితం శూన్యం

'ఒక్క ఫోన్ కాల్‌తో ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్నే ఆపేసినట్టు ప్రచారం చేసుకొన్న వారికి.. అమెరికా సుంకాల నుంచి భారత్‌ను రక్షించడం సాధ్యంకాలేదా? విశ్వగురువు దౌత్యం ఈ విషయంలో ఫెయిల్ అయ్యిందా??'.. భారత్‌పై అమెరికా టారిఫ్ యుద్ధాన్ని ప్రకటించడం ఆలస్యం.. సోషల్‌మీడియాలో సర్వత్రా జరుగుతున్న చర్చ ఇది. మూలాల్లోకి వెళ్తే.. ఈ ప్రశ్న నిజమేననిపిస్తున్నది కూడా..!

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

టారిఫ్‌ల విషయంలో అమెరికాతో ప్రధాని నరేంద్ర మోదీ దౌత్యం ఫెయిల్ అయ్యిందని, అందుకనే భారత్‌పై సుంకాల మోత మోగించిందని సర్వత్రా చర్చ జరుగుతున్నది. ఇటీవలి పరిణామాలను విశ్లేషిస్తే ఇది నిజమేనని అర్థమవుతున్నది. సుంకాల వల్ల భారత్‌కు ఏటా 7 బిలియన్ డాలర్ల వరకు నష్టం వాటిల్లవచ్చని బ్లూంబర్గ్ అంచనా.

### అక్కడే మొదలైందా?

అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ తొలిసారిగా పగ్గాలు చేపట్టినప్పుడు మోదీకి ఆయనకు మంచి సంబంధాలే ఉన్నాయి. ఈ క్రమంలోనే 'హౌదీ మోదీ', 'నమస్తే ట్రంప్' పేరిట అటు అమెరికాలో ఇటు భారత్‌లో పెద్దయెత్తున కార్యక్రమాలు జరిగాయి. ఇరు దేశాధినేతలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు కూడా. అయితే, అనంతరం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓడిపోయి బైడెన్ అధ్యక్షుడిగా గెలిచారు. ఉపాధ్యక్షురాలైన కమలా హారిస్‌పై మోదీ పలుమార్లు ప్రశంసల వర్షం కురిపించారు. అలాగే, ట్రంప్‌ను కలువబోనంటూ ఓ ఇంటర్వ్యూలోనూ వ్యాఖ్యానించారు. ఇదే చెడిందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

### మోదీ ప్రయత్నించినా..

గత నెలలో అమెరికాలో పర్యటించిన మోదీ.. భారత్‌పై అమెరికా టారిఫ్‌ల అంశాన్ని ట్రంప్‌తో ప్రస్తావించడానికి ప్రయత్నించారు. అయితే, మోదీని వారించిన ట్రంప్.. టారిఫ్‌ల విషయంలో ఎవరికీ మినహాయింపులేదని తెగేసి చెప్పారు. అమెరికా దిగుమతులపై భారత్ అత్యధిక సుంకాలు విధిస్తున్నదని, తాము కూడా అలాగే వ్యవహరిస్తామని తేల్చిచెప్పారు. కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ హడావిడిగా అమెరికాకు బయల్దేరినా ఫలితం లేకపోయింది.

### సుంకాలు తగ్గించినప్పటికీ..

అమెరికా నుంచి దిగుమతి అయ్యే లగ్జరీ మోటర్ వాహనాలపై 20 శాతం మేర, బోర్బన్ విస్కీపై విధిస్తున్న టారిఫ్‌లను 50 శాతం మేర భారత్ తగ్గించింది. అమెరికాకు చెందిన గూగుల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చే యాడ్స్‌పై విధించే 6 శాతం పన్నును రద్దు చేసింది కూడా. అయినప్పటికీ పని జరగలేదు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..


## దేనిపై ఎంతెంత ప్రభావం?

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఉత్పత్తులపై 27 శాతం సుంకం విధిస్తున్నట్టు ప్రకటించారు. తాజా నిర్ణయంతో దేశంలోని వ్యవసాయ రంగానికి చెందిన చేపలు-రొయ్యలు, పాల ఉత్పత్తులు, కార్పెట్లు, చెప్పులు, బంగారు ఆభరణాలు, ఎలక్ట్రానిక్స్, టెలికాం తదితర రంగాలపై తీవ్ర ప్రభావం పడనున్నట్టు పారిశ్రామిక రంగ నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

### చేపలు-రొయ్యలు

ట్రంప్ తాజా టారిఫ్ వల్ల వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై తీవ్రస్థాయిలో ప్రభావం ఉండనున్నట్టు గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) నివేదిక వెల్లడించింది. దేశంలో ఉత్పత్తయ్యే మొత్తం రొయ్యల్లో 40 శాతం అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. 2024లో భారత్ నుంచి అమెరికాకు ఎగుమతైన చేపలు, రొయ్యలు, ఇతర ప్రాసెస్డ్ సీఫుడ్ ఎగుమతుల విలువ 2.58 బిలియన్ డాలర్లుగా ఉన్నది. తాజా సుంకాల వల్ల అక్కడి మార్కెట్‌లో మన ఉత్పత్తుల ధర పెరుగుతుంది. ఇదే అదునుగా ఈ రంగంలో భారత్‌కు పోటీగా ఉన్న ఈక్వేడార్, ఇండోనేషియా తమ ఉత్పత్తులను భారీగా దింపుతాయి. దీంతో ధర ఎక్కువగా ఉన్న మన ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి బదులు.. అమెరికన్లు మిగతా దేశాల ఉత్పత్తులను కొనుగోలు చేసే అవకాశాలున్నాయి.



# అభివృద్ధి పనుల్లో అలసత్వాన్ని సహించను





## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే

**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

చండూరు పట్టణంలో నిలిచిపోయిన 400 మీటర్ల రోడ్డు వెడల్పు పనులకు వెంటనే సెంట్రల్ లైన్ ఫిక్స్ చేసి మార్కింగ్ చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశం రోడ్డు మీదికి వచ్చిన ఇల్లీగల్ బాల్కనీ నిర్మాణాలకు నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశంచండూరు మున్సిపాలిటీలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనుల సమీక్షలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చండూరు మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, రోడ్డు వెడల్పులో ఆస్తులు కోల్పోతున్న యజమానులతో కలిసి మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చండూరు పట్టణంలో నిలిచిపోయిన 400 మీటర్ల రోడ్డు వెడల్పు అభివృద్ధి పనులు నిలిచిపోవడానికి కారణాలు పరిష్కరించి వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీంట్లో భాగంగానే తక్షణమే పెండింగ్ లో ఉన్న 400 మీటర్ల రోడ్డు వెడల్పు కు సెంట్రల్ లైన్ ఫిక్స్ చేసి మార్కింగ్ చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.రెండు కిలోమీటర్ల పొడవుతో చండూరు పట్టణంలో కొనసాగుతున్న రోడ్డు వెడల్పు పనులు 1600 మీటర్ల పొడవు వరకు పూర్తయ్యాయి.మిగిలిన 400 మీటర్ల రోడ్డు వెడల్పు విషయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎన్ని ఫీట్ల వరకు రోడ్డు వేయొచ్చు, ఆ తర్వాత రోడ్డు వెడల్పు లో ఇరువైపులా ఎంతమంది ప్రైవేట్ ఆస్తులు కోల్పోయే అవకాశం ఉంది అనే విషయాలకు సంబంధించి సమగ్రమైన రిపోర్టు అందజేయాలని అధికారులను ఆదేశించారు.మనం శాశ్వతం కాదని మనం చేసే అభివృద్ధి శాశ్వతమని ఇప్పుడు చేసే రోడ్డు వెడల్పు పనులు రాబోయే 25 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలకు పనికొస్తాయని అన్నారు. రోడ్డు వెడల్పు అభివృద్ధిలో ఆస్తులు కోల్పోయే వారికి వీలైనంత వరకు ఎవరికి నష్టం కాకుండా చేస్తానని హామీ ఇచ్చారు.ఈ రెండు కిలోమీటర్ల రోడ్డు వెడల్పు అభివృద్ధి పనులే కాకుండా భవిష్యత్తులో 6 కిలోమీటర్లు ఉన్న చండూరు మున్సిపాలిటీ పరిధి వరకు రోడ్డును అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.చండూరు పట్టణంలో 60 ఫీట్ల వెడల్పుతో అంతర్గత రహదారులను అభివృద్ధి చేసుకోవాలని.వీటితోపాటు రాబోయే 25 సంవత్సరాలకు సరిపడా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో చండూరు మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, ఎస్ ఈ వెంకటేశ్వర్లు, ఈ ఈ సత్యనారాయణ, షాపులు కోల్పోతున్న యజమానులు, పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు




**చింతలపాలెం/ మేళ్లచెరువు అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు శుక్రవారం రోజు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన గురుకుల పాఠశాల ప్రవేశాల %ు+ జజు% 25 ఫలితాలు వెల్లడించినారు. అందులో మేళ్లచెరువు మండలం హెచ్ డబ్ల్యు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సత్తా చాటినారు. 9 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 8 మంది విద్యార్థులు సెలెక్ట్ అయినట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు తెలియజేసినారు. బీ రేణుక. వై శశికళ. వి గాయత్రి, కే సంజన, సిహెచ్ సంతోష్ ,టి రిషి, టి యశ్వంత్, వి లక్ష్మీనారాయణ, ఎం చరణ్ రాజు విద్యార్థులు సెలెక్ట్ అయినట్టుగా తెలియజేసినారు. దీనికి ముఖ్య కారణం సహోపాధ్యాయులైన వింధ్య,పూర్ణిమ ల సమిష్టి కృషి వల్ల సాధించగలిగినట్లు చెప్పినారు. వింధ్య ఆరంభం నుండి ఆ విద్యార్థుల పట్ల ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారాంతపు పరీక్షలు నిర్వహిస్తూ పాత మోడల్ పేపర్లను వ్రాయిస్తూ ఎప్పటికప్పుడు వారి ప్రగతిని లెక్కిస్తూ ముందుకు సాగినారు. అందువల్లనే ఇంతటి మంచి ఫలితాలు వచ్చాయని చెప్పినారు. అయితే రెండవ లిస్టులో మరొక పాప త్రివేణి కూడా సెలెక్ట్ అవుతుందని ఉపాధ్యాయులు గట్టి నమ్మకంతో ఉన్నారు. ఇంతటి విజయాన్ని సాధించడానికి కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను తల్లిదండ్రులు గ్రామ పెద్దలు అభినందిస్తున్నారు.అదేవిధంగా ఈ విషయం తెలుసుకున్న మండల విద్యాధికారి ప్రాథమిక పాఠశాల మంచి విజయాన్ని సాధించిందని అందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులని పిల్లలని అభినందించినారు.

## 27వ వార్డులో సన్న బియ్యం పంపిణీ

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి



**మిర్యాలగూడ, ఏప్రిల్ 4 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్ 27వ వార్డు రేషన్ షాప్ నెంబర్ 40లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మిర్యాలగూడ కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి గొట్టిముక్కల లక్ష్మణ్, తెడ్ల కిరణ్ కుమార్, రాయపాటి వీటి, శ్రీనివాస్, భీముడు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ సేవలు మహత్తరం

### నల్లమోతు భాస్కర్ రావు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ (బీజేఆర్) జీవితం స్ఫూర్తి దాయకమని, దళిత సమాజాభివృద్ధి కోసం వారు చేసిన సేవలు మహత్తరమైనవని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు కొనియాడారు. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాలం పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్ అని భాస్కర్ రావు అన్నారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉపప్రధాని పదవితో పాటు, పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి ఆయా రంగాల్లో తనదైన ముద్రను, భారతదేశ పురోభివృద్ధికి పునాదులు వేసారని అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, అణచివేతకు గురైన వర్గాల ఉన్నతి కోసం వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు, కార్మికోద్యమాలను నడిపారని తెలిపారు. కార్మికశాఖ మంత్రిగా, కార్మిక సంక్షేమ విధానాలకు బాటలు వేసిన బాబూ జగ్జీవన్ రామ్ ... కార్మిక లోక పక్షపాతి అని భాస్కర్ రావు కీర్తించారు. జీవిత పర్యంతం పేదలు, పీడిత వర్గాల సంక్షేమం, హక్కుల సాధన కోసం పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ ప్రజలు ప్రేమగా పిలుచుకునే 'బాబూజీ' గా ప్రఖ్యాతులయ్యారని తెలిపారు. బాబూజీ స్ఫూర్తితో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ పేదలు, వెనుకబడిన వర్గాలు, గిరిజన, దళిత వర్గాల అభ్యున్నతి కోసం దేశం మునుపెన్నడూ ఎరుగని రీతిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ దేశమే ఆశ్చర్యపోయే రీతిలో తెలంగాణ రాష్ట్రం అత్యున్నత ఫలితాలను సాధించిందని స్పష్టం చేశారు. పలు పథకాలతో పాటు తెలంగాణ ప్రభుత్వం దళితబంధు పథకాన్ని అమలు చేస్తూ, సామాజికంగా ఆర్థికంగా వివక్షకు గురైన దళితుల సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టిందని తెలిపారు. దళితుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ సర్కార్ అమలు చేసిన పథకాలు దళిత సంక్షేమ మోడల్ గా దేశానికే ఆదర్శంగా నిలిపాయని భాస్కర్ రావు తెలిపారు.

## శేరిలింగంపల్లి మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా సునీత రెడ్డి

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ స్టేట్ ప్రెసిడెంట్ సునీత రావు ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ చేతుల మీదుగా శేరిలింగంపల్లి మండల అధ్యక్షురాలిగా కొండవీటి సునీత రెడ్డి, మరియు రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీగా మైలారి పార్వతి మరియు ఏ బ్లాక్ వైస్ ప్రెసిడెంటుగా పి శాంత లు పదవి బాధ్యతలను స్వీకరించినట్లు మహిళా నాయకురాళ్లు తెలిపారు.తమ పై నమ్మకం ఉంచి, మా సేవలు గుర్తించి మాకు బాధ్యత లు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ మరింత ఉత్సాహంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షరాలు భాగ్యలక్ష్మి, కవిత, నాజియా తదితరులు పాల్గొన్నారు.



## సన్న బియ్యం... పేదలకు వరం

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల



**మిర్యాలగూడ, ఏప్రిల్ 4 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ కాల్వపల్లి గ్రామపంచాయతీలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, గ్రామ అధ్యక్షుడు జంగిలి లింగయ్య, శిరీషలా సాలయ్యలు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి కూడా బడుగు బలహీనవర్గాలకు పెద్ద పీట వేస్తుందన్నారు. ఉచిత బస్సు రైతులకు రుణమాఫీ 500 రూపాయల గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి గొప్ప పథకాలు తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు వారి వెంట కాంగ్రెస్ నాయకులు వీరెపల్లి రామకృష్ణ రావు, బదవత్ ప్రతాప్ సింగ్, దామా సైదులు, దిరవత్ లింగా నాయక్, ఇస్లావత్ కృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత విద్య, వైద్యం కల్పించాలి

### బీసీ విద్యుత్ ఉద్యోగ సంఘ నేతలు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 4 అక్షిత ప్రతినిధి :**

పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు, ఉత్తమ విద్యా అవకాశాలు పూర్తిగా ఉచితంగా అందించాల్సిన అవసరం ఉందని బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మారం శ్రీనివాస్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ అన్నారు.శనివారం మిర్యాలగూడలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపార వేత్తలు చెల్లించే పన్నులతోనే ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది. పేదల సంక్షేమానికి విద్య, వైద్యంపై పూర్తిగా ప్రభుత్వం భాధ్యత వహించాలని పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల నుంచి పన్నులు వసూలు చేస్తున్న నేపథ్యంలో, వారు కొనుగోలు చేసే వస్తువులపై పన్ను మినహాయింపును ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల కంటే పాఠశాలలు, కళాశాలలు, హాస్పిటల్‌లు అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.డబ్బులు లేవన్న కారణంతో చదువులనో, వైద్యం వదిలేసే పరిస్థితి ఉండకూడదన్నారు. ఆరోగ్యవంతులు, విద్యావంతులున్న సమాజం మాత్రమే అభివృద్ధి సాధించగలరని స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు పున్న రాములు, నిగడాల లింగయ్య, తిరందాస్ వేణుగోపాల్, పిల్లలమర్రి రవికుమార్, మిర్యాల వినోద్, చిలుకూరు నరేష్, గుండా హనుమంతరావు, వలిగొండ నరసింహ, గంజి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## సన్న బియ్యం.. పేదలకు వరం

### అభంగాపురంగ్రామంలోసన్న బియ్యం పంపిణి



**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

మండలంలోని అభంగాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు పౌర సరఫరాల శాఖ ద్వారా ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు పెద్దలు మాత్రమే తినే సన్న బియ్యన్ని పేదలకు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ అయిన షేక్. చాంద్ పాషా, తోపాటు స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అభంగాపురం తాజా మాజీ ఎంపీటీసీ జిల్లా రేణుకయల్లయ్య , గ్రామశాఖ అధ్యక్షులు చిలిపిరెడ్డి. సైదిరెడ్డి ,నాయకులు రాయంచు జానయ్య, తాజా మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అమిరెడ్డి పద్మ చిత్రపటానికి నివాళులు

### బిఆర్ఎస్ నాయకులు

**అక్షిత న్యూస్, వేములపల్లి :**

వేములపల్లి గ్రామ పంచాయితీ తాజా మాజీ ఉప సర్పంచ్ అమిరెడ్డి పద్మ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విదితమే. శుక్రవారం మిర్యాలగూడ పట్టణం ఎస్ వి గార్డెన్ లో నిర్వహించిన అమిరెడ్డి పద్మ దశదిన ఖర్మ కాండ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాడ్గులపల్లి మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, ఉగ్గే మునిశ్వర్ తదితరులు పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళ్ళర్పించారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

# రుద్ర సికిందర్ అఘోరా పార్ట్ కంప్లీట్?



అగ్రహీరో నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం 'అఖండ %-% తాండవం' షూటింగ్‌లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. బ్లాక్‌బస్టర్ 'అఖండ'కు ఇది సీక్వెల్. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరగుతున్నది. ఎట్టి పరిస్థితుల్లో దసరా కానుకగా సినిమాను విడుదల చేయాలనే సంకల్పంతో మేకర్స్ పనిచేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన తాజా సమాచారం ఒకటి వెలుగు చూసింది. అఖండ'లో బాలయ్య డ్యూయెల్ రోల్ చేసిన విషయం తెలిసిందే. ఈ సీక్వెల్‌లోనూ అది కొనసాగుతుందట. అందుకే బోయపాటి ఓ ప్లాన్ ప్రకారం.. తొలుత అఘోరా పాత్రకు సంబంధించిన సన్నివేశాలన్నీ పూర్తిచేసే పనిలో ఉన్నారట. అందుతున్న సమచారం మేరకు కొన్ని యాక్షన్ సీక్వెన్స్ మినహా అఘోరా పార్ట్ అంతా కంప్లీట్ అయినట్టు తెలుస్తున్నది.





# వైజయంతిగారబ్బాయి వచ్చేది ఈ నెలలోనే..

నందమూరి కల్యాణ్‌రామ్ నటించిన యాక్షన్ ప్యాక్డ్ ఫ్యామిలీ డ్రామా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. ప్రదీప్ చిలుకూరి దర్శకుడు. అశోక్‌వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మాతలు. ఈ సినిమాను మేలో విడుదల చేయాలని ముందు భావించారు. కానీ రానున్న వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకొని ఓ పదిహేను రోజులు ముందుగానే అంటే.. ఈ నెల 18న సినిమాను విడుదల చేస్తున్నట్టు గురువారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలియజేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన రిలీజ్‌డేట్ పోస్టర్‌లో హీరో కల్యాణ్‌రామ్ మాస్, యాక్షన్ అవతార్‌లో కనిపిస్తున్నారు. క్యారెక్టర్ వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించేలా ఈ పోస్టర్ ఉన్నది. విజయశాంతి కీలక పాత్ర పోషించిన ఈ చిత్రంలో సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ ముఖ్యపాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: రామ్‌ప్రసాద్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్.

# 'ఫౌజీ' దర్శకుడికి మరో ఛాన్స్?

అగ్ర హీరోలు తమ సినిమా షూట్ టైమ్‌లోనే అదే దర్శకుడితో మరో సినిమా చేయడానికి ఆసక్తిని చూపించడం, ఆఫర్ అందించడం ఈరోజుల్లో అరుదైన విషయంగా చెప్పుకోవచ్చు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ప్రభాస్ అలాంటి ఆఫర్‌నే దర్శకుడు హను రాఘవపూడికి ఇచ్చారని అంటున్నారు. వివరాల్లోకి వెళితే.. ప్రభాస్‌తో హను రాఘవపూడి ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. దీనికి 'ఫౌజీ' అనే పేరు పరిశీలనలో ఉంది. స్వాతంత్ర్య సంగ్రామం నాటి ఈ కథలో ప్రభాస్ సైనికుడి పాత్రలో కనపించనున్నారని సమాచారం. ఈ సినిమా షూటింగ్ సమయంలో డైరెక్టర్ హను రాఘవపూడి వర్కింగ్ ట్కస్టైల్ ప్రభాస్‌కు బాగా నచ్చిందట. అతని విజన్, మేకింగ్‌లోని ఈస్థటిక్ సెన్స్‌తో బాగా ఇంప్రెస్ అయ్యాడట. దీంతో 'ఫౌజీ' పూర్తికాకముందే హను రాఘవూడితో మరో సినిమా చేస్తానని ఆఫర్ ఇచ్చాడట.





# టిల్లుకు మించి జాక్ నవ్విస్తాడు

'సిద్ధులాంటి నటుడితో పనిచేయడం ఏ దర్శకుడికైనా సులభంగా ఉంటుంది. ప్రతీ సీన్‌లో అద్భుతంగా నటిస్తాడు. ఈ సినిమా విషయంలో రైటింగ్ స్టేజీ నుంచే సిద్ధు బాగా ఇన్‌వాల్వ్ అయ్యాడు. జాక్ క్యారెక్టరైజేషన్, డైలాగ్ మాడ్యులేషన్‌లో సిద్ధుకే స్వేచ్ఛనిచ్చాను' అన్నారు బొమ్మరిల్లు భాస్కర్. ఆయన దర్శకత్వంలో సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'జాక్-కొంచెం క్రాక్'. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాత. ఈ నెల 10న విడుదలకానుంది. గురువారం ట్రైలర్‌ను విడుదల చేశారు. మనలో ప్రతీ ఒక్కరిలో జాక్ ఉంటాడని, ఆ జాక్ ఎవరనేది ఎవరికి వాళ్లే తెలుసుకోవాలని, ఈ సినిమాలో భావోద్వేగాలతో పాటు చక్కటి సందేశం ఉంటుందని బొమ్మరిల్లు భాస్కర్ అన్నారు. టిల్లు ఏ మీటర్‌లో ఉంటుందో అంతకు మించి జాక్ పాత్ర ఉంటుందని, ఇంటర్వెల్‌లో వచ్చే చార్మినార్ ఎపిసోడ్ ఇంటర్నేషనల్ రేంజ్‌లో ఉంటుందని, కథలోని ట్విస్టులు ఉత్కంఠను పంచుతాయని హీరో సిద్ధు జొన్నలగడ్డ తెలిపారు.



# ఇది ఊహించని అదృష్టం

' 'ఓదెల రైల్వే స్టేషన్' లాక్‌డౌన్ టైమ్‌లో ధైర్యం చేసి తీసిన ఓటీటీ సినిమా. అది ఊహించని విజయాన్ని సాధించింది. సినిమా చేసేటప్పుడుకానీ. స్ట్రీమింగ్ అయి ప్రేక్షకాదరణ పొందుతున్నప్పుడుకానీ.. భవిష్యత్తులో దీనికి ఇంత గ్రాండ్ స్కేల్‌లో సీక్వెల్ వస్తుందని మేం ఎవ్వరం అనుకోలేదు. ఓ విధంగా ఇది మాఅందరికీ ఊహించని అదృష్టం.' అని హెబ్బాపటేల్ అన్నారు. నాగ సాధువుగా మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో తమన్నా నటించిన చిత్రం 'ఓదెల 2'. ఓటీటీ హిట్ 'ఓదెల రైల్వేస్టేషన్' చిత్రానికి ఇది సీక్వెల్. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్.సింహా ముఖ్య పాత్రధారులు. దర్శకుడు సంపత్ నంది సూపర్‌విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వంలో డి.మధు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 17న విడుదల కానుంది. ఈ సందర్భంగా గురువారం హెబ్బాపటేల్ విలేకరులతో ముచ్చటించారు.

# పేదల కడుపు నింపేందుకు సన్న బియ్యం

## మంత్రి జూపల్లి కృష్ణారావు



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

సన్న బువ్వతో పేదోడి కడుపు నింపాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం పానగల్ మండలంలోని రేమద్దుల, కిష్టాపూర్, గోపాల్ పూర్, అన్నారం గ్రామాల్లో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే, అంతేకాకుండా సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇచ్చి రైతులకు ప్రోత్సాహం ఇవ్వడంలో ప్రభుత్వం ముందు వరుసలో నిలిచిందని తెలిపారు. వేల కోట్ల రూపాయల సబ్సిడీ భరిస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న బియ్యం దుర్వినియోగం అవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. దొడ్డు బియ్యాన్ని తినేందుకు ఇష్టపడని పేద, మధ్యతరగతి వర్గాలు పెద్ద సంఖ్యలో రేషన్ దుకాణాల నుంచి తీసుకున్న బియ్యాన్ని ఆ సమీపంలోనే దళారులకు విక్రయించడం, లేదంటే డీలర్ల నుంచి అసలు బియ్యం తీసుకోకుండా అతను ఇచ్చిన మొత్తం తీసుకుని వెళ్లడం జరిగేదని వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ... ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన ఏడాది కాలంలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని చెప్పారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ కింద పేద ప్రజలకు కార్పోరేట్ వైద్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్, రెండు పంటలకు ఏడాదికి రూ. 12,000 రైతు భరోసా రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, తదితర ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు చెల్లిస్తున్నామని, జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగ నియమాకాలను క్రమం తప్పకుండా చేపడుతున్నామని పేర్కొన్నారు. రుణమాఫీ కానీ వారు, 200 వ యూనిట్ల వరకు ఉచిత కరెంట్ , రూ. 500 కే సిలిండర్ రాయితీ రాని అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం అధికారులకు లంచం ఇవ్వవద్దని కోరారు. కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజల ఆశీస్సుల వల్లే సుధీర్ఘ కాలం ప్రజా సేవలో ఉన్నానని, ఎన్ని జన్మలు ఎత్తినా మీ రుణం తీర్చుకోలేనిదని అన్నారు. నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్ ఇన్చార్జి) యాదయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి విశ్వనాథ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల నిరుద్యోగులకు అన్నప్రసాదం అభినందనీయం

## సబ్ కలెక్టర్ అమిత్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 4 అక్షిత ప్రతినిధి :**

లయన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ అభినందనీయమని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అన్నారు. శుక్రవారం రైస్ మిల్లర్స్ సహకారంతో 22వ రోజు అన్న ప్రసాదం కర్నాటి కే ఎన్ ప్రసాద్ వారి మనవడు వివాహ సుబ్రహ్మణ్యం పుట్టినరోజు సందర్భంగా వారు దాతృత్వం వహించారు గ్రంథాలయంలో గ్రూప్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్నం అన్న ప్రసాదం వితరణ చేశారు. మిర్యాలగూడ పట్టణం పరిసర గ్రామాల నుండి రావడం జరుగుతుందని వీరికి మధ్యాహ్న అన్న ప్రసాదం అందించాలనే ఉద్దేశంతో లయన్స్ క్లబ్, మిల్లర్స్ అసోసియేషన్ వారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం హర్షించదగ్గ విషయమన్నారు. విద్యార్థిని విద్యార్థులు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయి మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఎన్.హరిబాబు మరియు లయన్ కర్ణాటక రమేష్ ముక్కాపాటి వెంకటేశ్వర్లు కోలా సైదులు ముదిరాజ్ లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షులు యనగండ్ల లింగయ్య, ట్రెజరర్ బి యం నాయుడు, ఏచూరి మురారి భాగ్యలక్ష్మి దంపతులు లైన్స్ క్లబ్ మిర్యాలగూడ చైతన్య జనసేవ సంఘం దివ్యంగా ప్రెసిడెంట్ లయన్ సింగు రాంబాబు మేరు లైన్స్ క్లబ్ తరుణ అధ్యక్షులు క్యామ వెంకటేశం, లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ భాస్కర అధ్యక్షులు కర్ర రాంరెడ్డి, మిట్టపల్లి భాస్కర్ సామా శ్రీనివాస్ బాణాల శ్రీనివాస్ రెడ్డి మరియు మీడియా మిత్రులు మిర్యాలగూడ ఆల్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు..

# రేషన్ కార్డుదారులకు కేంద్రం శుభవార్త

## ఇకెవైసి గడువు ఏప్రిల్ 30 వరకు పొడిగింపు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రేషన్ కార్డుదారులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డుదారుల కోసం ఇకెవైసి ఈ పక్రియ గడువును మళ్లీ పొడిగించింది. ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ వరకు దీనిని పొడిగించినట్లు- ప్రకటించింది. అసలు అయితే మార్చి 31వ తేదీ వరకు ఈ గడువు విధించిన సంగతి తెలిసిందే. జాతీయ ఆహార భద్రతా చట్టం (కఎ÷ూఆ) కింద లబ్ధిదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకతను నిర్ధారించడం..అలాగే అర్హత లేని వ్యక్తుల దుర్వినియోగాన్ని నివారించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పొడిగింపు వల్ల ఇప్పటి వరకు ।-ఔ్‌ఈ పూర్తి చేయని రేషన్ కార్డుదారులు ఏప్రిల్ 30 వరకు ఈ పక్రియను పూర్తి చేసుకోవచ్చునని సూచించింది. అధికారులు సైతం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించింది. ఎందుకంటే మరోసారి గడువు పొడిగించే అవకాశం ఉండక పోవచ్చని వివరిస్తున్నారు. ।-ఔ్‌ఈ పూర్తి చేయని వారి రేషన్ కార్డులు రద్దు కావచ్చునని స్పష్టం చేస్తుంది. దీని వల్ల ఉచిత రేషన్ సౌకర్యం కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొంది. ఈ విషయంలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం గత కొన్ని నెలలుగా ప్రచారం నిర్వహిస్తోంది. ।ఈ పక్రియను సులభంగా పూర్తి చేయడానికి రేషన్ షాపులు, ఆధార్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్



పోర్టల్‌లను సంప్రదించవచ్చునని కేంద్రం స్పష్టమైన వివరణ ఇచ్చింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అందుకు గడువు సైతం విధించింది. ఈ గడువు పూర్తయిన వెంటనే.. ప్రభుత్వ సిబ్బంది విచారణ చేపట్టి.. అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల పాటు- ఒక్క రేషన్ కార్డు సైతం మంజూరు చేయలేదంటూ ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డు మంజూరు చేస్తామని ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన హామీ ఇచ్చిన విషయం విదితమే

# సీతమ్మకు సిరిసిల్ల బంగారు చీర

**సిరిసిల్ల అక్షిత ప్రతినిధి :**

శ్రీరామ నవమి సందర్భంగా సిరిసిల్లకు చెందిన నేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ ప్రత్యేకంగా పట్టు వస్త్రాలను సిద్ధం చేశారు. వీటిని భద్రాద్రి రామయ్యకు సమర్పించనున్నారు. శ్రీరామనవమి కోసం ఏటా ఇలా చీరను నేస్తున్నట్లు వెల్లడించారు. పది రోజుల పాటు శ్రమించి నేసిన ఈ పట్టు చీర కొంగుపై భద్రాద్రి ఆలయ మూల విరాట్‌ను నేశారు. శంఖు, చక్ర నామాలు, హనుమంతుడు, గరుత్మంతుడును చీర బోర్డర్‌పై చూడొచ్చు. 'శ్రీరామ రామ రామేతి'.. శ్లోకం చీరపై 51 సార్లు కనిపిస్తుంది. వన్ గ్రామ్ గోల్డ్ జరీ పట్టు-తో రూపొందించిన ఈ ఏడు గజాల చీర బరువు దాదాపు 800 గ్రాములు. ఏటా సీతారాముల కల్యాణానికి పట్టు- వస్త్రాలు నేసే అవకాశం సిరిసిల్ల నేతన్నలకు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుకుంటున్నాని హరిప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు.


# బహిరంగ పత్రిక ప్రకటన

కుంచాల ధనలక్ష్మీ తండ్రి పేరు : తన్నీరు అంకయ్య భర్త పేరు : కుంచాల శ్రీనివాస్ వయస్సు 49 సంవత్సరాలు నివాసం 2-2/107/ టిఎన్ /73 టేకు నర్సింహనగర్, మియాపూర్, శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా నివాసి అయిన నేను నా తమ్ముడు అయిన తన్నీరు మాధవ్ రావు వయస్సు 26, తండ్రి పేరు : తన్నీరు అంకయ్యకు తేది : 17.01.2025 రోజున 2-2/107/ టిఎన్/73 ఇంటి నంబర్ గల 80 గజాల విస్తీర్ణం గల ఇంటిని గిఫ్ట్ డీడ్ చేసి ఇవ్వడం జరిగింది. దీనిపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు ఉంటే మాకు తెలియపరచవల్సిందిగా బహిరంగ పత్రిక ప్రకటన ద్వారా తెలియపర్చుతున్నాం.

ఇట్లు

**కుంచాల ధనలక్ష్మీ**

టేకు నర్సింహనగర్, మియాపూర్,

శేరిలింగంపల్లి, రంగారెడ్డి జిల్లా

సెల్ నెంబర్ : 9392512046


# శ్రీరాముల కళ్యాణోత్సవానికి మంత్రికి ఆహ్వానం..



**అందోలు, అక్షిత ప్రతినిధి:**

అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని జోగిపేట పబ్బతి హనుమాన్ మందిరం వద్ద ఈనెల 6న జరగనున్న సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహాకు ఆందోలు- జోగిపేట మున్సిపల్ 17 వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబుతో పాటు కమిటీ నిర్వాహకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రికి శాలువాతో సత్కరించారు. ప్రతి యేటా శ్రీరామ నవమి ని పురస్కరించుకొని సీతారాముల కల్యాణమహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఆలయ పూజారి లక్ష్మణ చారీ, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధుతో పాటు తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

# ఇసుక అక్రమ రవాణాలను అడ్డుకున్న గ్రామస్తులు



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామ పెద్ద వాగు నుంచి ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుకను డంపింగ్ చేస్తూ..చేర్యాల మున్సిపల్ పరిధిలోని సుందరయ్య నగర్ లో ఇసుకను డంపింగ్ చేస్తుండడంతో ఆకునూర్ గ్రామస్తులు అడ్డుకున్నారు. ఇట్టి సమాచారాన్ని స్థానిక ఎమ్మార్వో కు సమాచారం అందించడంతో, సీనియర్ అసిస్టెంట్ మరియు విఆర్ఏ లు ఇసుక డంపింగ్ స్థలం వద్దకు చేరుకొని ఆకునూరు గ్రామస్తులు తెలిపిన వివరాలను సేకరించిన అధికారులు. అనంతరం పూర్తి వివరాలు సేకరించే వరకు ఇట్టి డంపింగ్ చేసిన ఇసుకను సీల్ చేసి ఎవరు ముట్టుకోకూడదని స్థానికులకు తెలిపిన అధికారులు.

# హిందూ ముస్లిం బాయ్ బాయ్

## -ఈద్ మిలాప్ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ




**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

పవిత్ర మాసమైన రంజాన్ అంటే నాకు ఎంతో పరిపూర్ణమైన నమ్మకం. రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటూ ఐదు సార్లు నమాజ్ చేస్తూ ఏంతో పవిత్రతో పండగ జరుపుకుంటారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం షాదిఖానా నందు ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ అల్లా వెంకటేశ్వరస్వామి ఏసు నాకు ఒక్కటే నాకు ఏదేవుడు భరోసా ఇస్తాడనేది నామనసులో వేడుకుంటా. గీతలో చెప్పారు పరమాత్మ దర్మం అనేది ఒక్కటే నీ మతాన్ని గౌరవించినట్లుగానే ఇతర మతాలను కూడా గౌరవించు అని ఉంది. నేను ఏ మతాలు చూడకుండా ఖమ్మం ఔన్నత్యం కోసం పనిచేసాను. నాకు ఏదైనా సంకట పరిస్థితి ఉన్నప్పుడు నాకన్నా ముందు పనిచేసిన ఎమ్మెల్యేలను గుర్తుచేసుకుంటాను. ఈదుల్ పితర్ రోజున అందర్ని కలవలేక పోయాననే ఉద్దేశంతో ఈద్ మిలాప్ కార్యక్రమంలో పాల్గొని అందర్ని కలిసే అవకాశం కలిగింది. మనమందరం ఐకమత్యంగా ఉండాలని అన్ని మతాలు ఒక్కటేనని అన్నారు. ఈ కార్యక్రమంలో హాఫిస్ జవాద్ మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్ ఘని కార్పొరేటర్ మక్బుల్ జహీర్ అలీ కొల్లి సత్యనారాయణ నగర అధ్యక్షుడు నాగరాజు కార్పొరేటర్ కర్నాటి కృష్ణ కోటేశ్వరరావువలరాజు జ్యోతిరెడ్డి బుడిగం శ్రీను మాజీ సుడ చైర్మన్ బచ్చు విజయ్ ఫిస్ సొసైటీ సుధాకర్ టౌన్ మైనారిటీ అధ్యక్షుడు షంసుద్దీన్ నాయకులు తోసిఫ్ ముజాహిద్ పిరోజ్ ఇజార్ చోటు మున్నా చంటి తదితరులు పాల్గొన్నారు.

# హరిత విప్లవం ఆధ్యుడు డాక్టర్ బాబు జగజీవన్ రామ్

## జీడిమెట్ల రవీందర్‌పర్యావరణవేత్త

**మునుగోడు,అక్షిత, ప్రతినిధి:**



భారతదేశ హరిత విప్లవానికి అధ్యుడు భారత పార్లమెంట్లో మొట్టమొదటిగా హరిత విప్లవం బిల్లు ప్రవేశపెట్టిన ఘనత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ది అని అన్నారు. జీడిమెట్ల రవీందర్ పర్యావరణవేత్త ఇండియన్ ఎన్విరాన్మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు దేశ ఉప ప్రధానిగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా కీర్తించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని పర్యావరణవేత్త జీడిమెట్ల రవీందర్ జన్మదిన సందర్భంగా గుర్తు చేశారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY




# తెలంగాణ దిక్సూచి

శనివారం, 5 ఏప్రిల్ 2025

పేజీలు : 8


## మార్కెట్ అభివృద్ధికి నిధులివ్వించండి



వార్త 8లో

# నిరుపేదలందరికి ఆహార భద్రత

## ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికి పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రవేశపెట్టా మని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు.దేశ చరిత్రలోనే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రాత్మక ఘట్టంగా నిలిచి పోతుందని ఆయన చెప్పారు.అటువంటి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ప్రజలను, ప్రజాప్రతినిధులందరిని భాగస్వామ్యం చెయ్యాలని ఆయన అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతకుమారితో కలసి జిల్లా కలెక్టర్లు ,మంత్రులు ,ప్రజాప్రతినిధులతో హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ పథకంలో 80 శాతానికి పై చిలుకు బడుగు బలహీన, దళిత, గిరిజన,మైనార్టీ ప్రజలు లబ్ది పొందనున్నారని, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుండి విస్తృతమైన ఆదరణ లభించడం ఆనందదాయ కమన్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో 99 శాతం



మేర పూర్తి కాగా మరొకొన్ని జిల్లాల్లో పంపిణీని వేగవంతం చేస్తున్నారన్నారు. అదే సమయంలో అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయాలని,బియ్యం సరఫరాకు సరిపడా రవాణా వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతే కాక సన్నబియ్యం లబ్ధిదారుల ఇండ్లలో లబ్ధిదారులతో కలసి ప్రజాప్రతినిధులు భోజనం చెయ్యాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత...మిగతా 2లో



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

వార్త 8లో



## సన్న బియ్యం... పేదలకు వరం

వార్త 8లో

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి పటిష్ట చర్యలు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



వార్త 2లో

# ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం




**మిర్యాలగూడ, ఏప్రిల్ 4 అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకం- 2025 మార్చి 15న ప్రారంభించారనీ పథకం కొరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇబిసి, ఇడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన యువతీ యువకులు ఈ నెల 14లోపు దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ మునిసిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్ కోరారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పథకంకు దరఖాస్తు చేసుకునే వారికి హెల్ప్ డెస్క్ ప్రారంభించిన అనంతరం ఆయన...మిగతా 2లో



## ఎస్ ఎల్ కె టాలెంట్ స్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

వార్త 8లో

# అత్యాధునిక వసతులతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి పటిష్ట చర్యలు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన**

**-వైరాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణంకు అనువైన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

విద్య ప్రాధాన్యత అంశంగా ప్రభుత్వ లక్ష్యం మేరకు విద్యార్థులకు ప్రపంచంతో పోటీపడే విద్య అందే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గంలో మెదటి విడతలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయం నిర్మించాలని ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా శుక్రవారం వైరా పట్టణంలో నూతనంగా నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కు అనువైన స్థలాలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ముందుగా కేవిసిఎం కళాశాల తరువాత తెలంగాణ గురుకుల పాఠశాలలను తిరిగి విశాలమైన భవనాలు ప్లే గ్రౌండ్ లకు సరిపడ స్థలం కోసం సాధ్యసాధ్యలను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు ద్వారా వేలకు పైగా విద్యార్థులు విద్య అభ్యసిస్తారని దానికి అనుగుణంగా అనువైన స్థలం ను సిద్ధం చేయాలని అన్నారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించడం ముఖ్యమని ఇందులో భాగంగా మౌళిక వసతులు ప్రభుత్వం ఆలోచనతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అన్ని వర్గాల వారికి రెసిడెన్షియల్ సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు అద్భుతమైన మౌళిక వసతులతో సౌకర్యవంతమైన భవనాలు నిర్మిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందని క్రీడలు ఆడేందుకు వీలుగా విశాలమైన మైదానాలు కోర్టులు ఏర్పాటు కు అనువైన స్థలం ను ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని కలెక్టర్ అన్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఖమ్మం ఆర్డీవో నరసింహారావు వైరా తహసీల్దార్ శ్రీనివాసరావు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేదలందరికి ఆహార భద్రత

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మారుమూల ప్రాంతాల్లోకీ తీసుకు పోవడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో సన్న బియ్యం పంపిణీలో అవకతవకలకు ఆస్కారం లేకుండా చూడాలని ఆదేశించారు. అవకతవకలకు పాల్పడ్డట్లు తెలిస్తే ఉపేక్షించేది లేదని,చర్యలు కఠినంగా ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. సంవత్సరానికి 13,000 వేల కోట్ల వ్యయంతో 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పేదప్రజలందరికీ అందిస్తున్నామన్నారు. అంతే గాకుండా అర్హులైన నిరుపేదలందరికి త్వరలోనే తెల్ల రేషన్ కార్డుల మంజూరు ఉం టుందని ఆయన ప్రకటించారు. బి.పి.ఎల్ కుటుంబాలకు అందించే తెల్ల రేషన్ కార్డులు త్రివర్ణములో ఏ.పి.ఎల్ కుటుంబాలకు అందించే కార్డులు గ్రీన్ కలర్ లోరూపొందిం చబడుతు న్నాయన్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు అయ్యే నాటికి 89.73 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉండగా 2.81 లక్షల మంది లబ్ధిదారులు నమోదు అయ్యి ఉన్నారని ఆయన గుర్తుచేశారు. గడిచిన పదేళ్ళ పాలనలో కేవలం 49,479 కార్డులు మాత్రమే మంజూరు చేశారని ఆయన అన్నారు. పైగా కొత్తగా సభ్యులను నమోదు చేసే ప్రక్రియను నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు 30 లక్షల కొత్త కార్డుల మంజూరు ఉంటుందని తద్వారా కోటి పది లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫిడెన్స్ కు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ జై శ్రీనివాస్ జిల్లా పౌరసరఫరాల ఇన్చార్జి కర్రీ హరీష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ సంవత్సరానికి 1.50 లక్షల లోపు ఆదాయమున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రేషన్ కార్డున్నవారు ఆదాయ సర్టిఫికెట్ సమర్పించవలసిన అవసరం లేదన్నారు. రేషన్ కార్డు లేని వారు మాత్రం ఆదాయం సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. దరఖాస్తుదారులు వ్యవసాయేతర పథకాలకు 21 సంవత్సరం నుండి 55 సంవత్సరాల లోపు వయస్సు ఉండాలని, వ్యవసాయ సంబంధిత పథకములకు 21 సంవత్సరం నుండి 60 సంవత్సరాల వయస్సు ఉండవలెనన్నారు.పి రూ. 50 వేల లోపు రుణం 100 శాతం రాయితీ, రూ. 1 లక్ష లోపు రుణం - 90 శాతం రాయితీ 10శాతం బ్యాంకు రుణం. రూ.1 లక్ష నుండి 2 లక్షల లోపు రుణం 80 శాతం రాయితీ, 20శాతం బ్యాంకు రుణం, రూ.2 లక్షల నుండి 4 లక్షలపి రుణం, 70 శాతం రాయితీ 30శాతం బ్యాంకు రుణం దరఖాస్తు ఓబిఎంఎంఎస్ (ఆన్లైన్ బెనిఫిసరీ అండ్ మానిటరింగ్ సిస్టం)వెబ్ పోర్టల్ ద్వారా చేసుకోవచ్చన్నారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఆన్లైన్ దరఖాస్తును డాక్యుమెంట్లతో మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలనపి హెల్ప్ డెస్క్, సేవా కేంద్రంలో సమర్పించాలన్నారు. కొత్తగా దరఖాస్తు చేయదలుచుకున్న వారు మున్సిపల్ కార్యాలయంలోని ప్రజాపాలన సేవ కేంద్రంలో డాక్యుమెంట్లు తెచ్చుకుని దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించుటకు ఈ నెల 14వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయం సర్టిఫికేట్, రాష్ట్రం ఏర్పడిన తర్వాత జారీ చేసిన కులం సర్టిఫికేట్, ట్రాన్స్పోర్టేషన్ కొరకు పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కొరకు పట్టాదార్ పాస్ పుస్తకం, వికలాంగుల కొరకు సదరన్ సర్టిఫికెట్, పాస్పోర్టు సైజు ఫోటోలు, డాక్యుమెంట్లు సమర్పించాలని కోరారు. కార్యక్రమంలో డిఇఇ వెంకన్న, మెప్మా టీఎంసి పి. బక్కయ్య ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కార్పొరేటర్ చామకూరి



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ చేతుల మీదుగా డివిజన్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరి కోటి భాస్కర్ గోపాల్ లక్కీ తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు నియామకం

కొమురవెల్లి అక్షిత న్యూస్:
కొమురవెల్లి మండలానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులను అలాగే పూర్తి స్తాయి మండల కార్యవర్గాన్ని నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన అనుబంధ కమిటీల అధ్యక్షులను మరియు మండల కమిటీ కార్యవర్గ సభ్యులను జనగామ నియోజకవర్గ ఇంచార్జ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సన్మానించడం జరిగింది. పార్టీ కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని రాబోయే అన్ని ఎన్నికల్లో పార్టీ గెలిచేలా పనిచేయాలని కొమ్మూరి ప్రతాపరెడ్డి నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సూచించడం జరిగింది. కొమురవెల్లి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులుగా గొల్లపల్లి శ్రీనివాస్, మండల కిసాన్ సెల్ జనగాం సంతోష్ లను మరియు మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా చుంచు శ్రీనివాస్ నియమించడం జరిగింది.

# సామాన్యులపై మున్సిపల్ అధికారుల కక్ష సాధింపు చర్యలు

సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:



కాలనీ వాసులను అడ్డు పెట్టుకొని మున్సిపల్ అధికారులు అక్రమంగా తాను నిర్మాణం చేపడుతున్న పిల్లర్లను కూల్చివేశారని సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన వ్యాపారి మీలా వంశీ ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ లో అకారపు సుదర్శన్ బొమ్మ వద్ద పాత భవనం మార్పులు చేస్తుండగా నిబంధనలకు విరుద్ధంగా మున్సిపల్ అధికారులు కూల్చివేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగాం వాస్తవ్యుడి నుంచి తాను భవనాన్ని లీజుకు తీసుకున్నానని వాస్తు రీత్యా కొన్ని మార్పులు చేయాల్సి ఉండగా తన పాత స్థలంలోనే మెట్ల కోసం పిల్లర్లు నిర్మించ తలపెట్టానన్నారు. ఇదే విషయాన్ని మున్సిపల్ అధికారులకు విన్నవించానని తాను పనిచేస్తున్నంత కాలం ఇలాంటి అడ్డు చెప్పని మున్సిపల్ అధికారులు ప్రస్తుతం వచ్చి అక్రమమని కూల్చివేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ కాలనీకి చెందిన దొంతి రెడ్డి సైదిరెడ్డి అనే వ్యక్తి తనపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ రహదారికి ఎలాంటి సమస్య లేకున్నా కాలనీ వాసులకు లేని పోనివి చెప్పి ఈ చర్యకు పాల్పడ్డాడని ఆరోపించారు. కడుతున్నంతసేపు మాట్లాడని మున్సిపల్ అధికారులు నిర్మాణంపూర్తయ్యసమయంలో వచ్చి కూల్చివేయడం తో భారీ నష్టం వాటిల్లిందన్నారు. తాను ఎలాంటి స్లాబులు వేయలేదని తన పాత స్థలంలోనే నిర్మాణం చేపట్టానని ఆ నిర్మాణాన్ని మున్సిపల్ అధికారులు ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. ఇదే విషయాన్ని కూల్చివేతకు వచ్చిన అధికారులను ప్రశ్నిస్తే వారి నుంచి ఎలాంటి సమాధానం లేదన్నారు. పట్టణంలో అనేక భవనాలు అనుమతులకు విరుద్ధంగా అనేకనిర్మాణాలుజరుగుతున్న వాటిపై స్పందించని అధికారులు తన స్థలంలో చేస్తున్న నిర్మాణాన్ని కూల్చివేయడంలో ఆంతర్యం ఏమిటో చెప్పాలన్నారు. భూమి లోపల జరిగే పని అని వెంటనే పూడ్చి వేస్తానని చెప్పినప్పటికీ అధికారులు ఎలాంటినోటీసులుఇవ్వకుండా ఉంచివేయడంఅన్యాయమన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తూ సమయ పాలన పాటించాలి

## డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ డా రవీంద్ర నాయక్

వరంగల్, అక్షిత బ్యూరో:

శుక్రవారం డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ ,ఫ్యామిలీ వెల్ఫేర్ డా రవీంద్ర నాయక్ వరంగల్ జిల్లా లో ,ఆకస్మికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపూర్ లో పర్యటించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావును వివరాలు అడిగి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసావాలు ప్రోత్సహించాలి అని సూచించారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు. ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోఛచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు, వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని మరియు ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరినారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో మరియు ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఓ , ఆర్,ఎస్ కార్నర్ పెట్టాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ రవీందర్, ప్రోగ్రాము ఆఫీసర్స్డా,ఆచార్య, డా,విజయ్ కుమార్ వైద్యాధికారులు డాక్టర్ అరుణ్ డాక్టర్ జ్యోతి ఎల్డి కంప్యూటర్ నాగరాజు, మరియు వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.





# పెన్షన్ సవరణలను ఉపసంహరించాలి...!

## టిపిటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్...!!

జనగామ, అక్షిత ప్రతినిధి:



కేంద్ర ప్రభుత్వం పౌర సేవల నిబంధనల సవరణల చట్టం పేరిట పాత పెన్షన్ నిబందనల్లో మార్పు చేయడాన్ని ఉపసంహరించుకోవాలని టిపిటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వారు జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక బిల్లులో భాగంగా గుట్టు చప్పుడు కాకుండా ఈ పౌర సేవల నిబంధనల సవరణ బిల్లు ప్రవేశ పెట్టిందని, ఈ సవరణ పాత పెన్షన్ (ఓ పి ఎస్) లో కొనసాగుతున్న పెన్షనర్ల జీవితాలకు గొడ్డలి పెట్టులాంటిదని, దాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. పెన్షనర్ల ఆర్థిక భద్రతకు భరోసా లేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సి పి ఎస్) ను రద్దు చేసి ఉద్యోగులందరికీ పాత పెన్షన్ ( ఓపిఎస్) అమలు చేయాలని ఒక వైపు దేశవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు ఉద్యమిస్తున్న తరుణంలో , సిపిఎస్ స్థానంలో ఏ భద్రత లేని ఏకృత పెన్షన్ పథకం (యుపిఎస్) ప్రవేశపెట్టి గందరగోళానికి గురి చేస్తుందని, ఇప్పుడు మరో వైపు పాత పెన్షన్ పొందే వారికి కూడా అన్యాయం చేస్తూ అందులో సవరణలకు చేస్తుందని అన్నారు. ఈ సవరణల ద్వారా పెన్షన్ దారులకు వేతన సవరణలు ఉండవని, పెరిగే ద్రవ్యోల్బణాన్ని తట్టుకొని నిలబడే ఆర్థిక శక్తిని కోల్పోతారని, పెన్షనర్ల ఆర్థిక భద్రతకు ఇది భంగకరం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పౌర సేవల నిబంధనల సవరణల పేరిట పెన్షనర్లను దొంగదెబ్బ తీసిందని మండిపడ్డారు. పౌర సేవల నిబంధనల సవరణల బిల్లు ను వెంటనే రద్దు చేసి దేశంలోని ఉద్యోగులందరికీ పాత పెన్షన్ పథకం (ఓపీఎస్)ను కొనసాగించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్

ఖమ్మం/అక్షిత బ్యూరో :

మాజీ ఉపప్రధాని అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని ఆయనను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నట్లు బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుక్రవారం మీడియాకు ప్రకటన విడుదల చేసారు.జగ్జీవన్ రామ్ దళిత బహుజన వర్గాల హక్కుల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని నామ కొనియాడారు. ఆయన నిస్వార్థ సేవా భావం ప్రజలకు చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశ అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించాయని అన్నారు.



# ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

## రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు కృషి

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**వరంగల్, అక్షిత బ్యూరో**

హనుమకొండ: రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశలవారీగా భర్తీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గ యువతీ యువకులకు వివిధ కంపెనీలలో ఉద్యోగావకాశాల కల్పన కు మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళా ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, పరకాల, భూపాలపల్లి ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలను మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే లు, కలెక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాను ఉద్దేశించి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలనే ఆకాంక్ష తో ముఖ్య మంత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను గుర్తించి దశల వారీగా 2లక్షల ఉద్యోగాలను కల్పించాలని ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత దాదాపుగా 25 నుంచి 30 లక్షల వరకు ఉంటారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో మెగా జాబ్ మేళాలను ఎమ్మెల్యేలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగం లోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేతో పాటు వివిధ శాఖల అధికారులు ఈ మెగా జాబ్ మేళా ను నిర్వహించేందుకు తోడ్పడ్డారని తెలిపారు. ఈ జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 50 కి పైగా వివిధ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత అందిపుచ్చుకోవాలన్నారు. ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేందుకు యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో స్కిల్ యూనివర్సిటీని దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో నెలకొల్పిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగానికి దాదాపు మూడు వేల మంది వరకు పోటీ పడుతున్నారని, మిగతావారు నిరాశ పడుతున్నారని అన్నారు. ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగ అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని భావనతో రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చినట్లయితే తద్వారా లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. హైదరాబాదులో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ముందుకెళ్తుంటే కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర యువత భవిష్యత్తు పట్ల పరిశ్రమలను తీసుకువచ్చి తద్వారా లక్షలాదిమంది కి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించడానికి నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు కానున్న. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ని పెట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. గ్రూప్ 1 పరీక్షలను తమ ప్రభుత్వం త్వరలోనే గ్రూప్ 1 అధికారులు బాధ్యతలను చేపట్టనున్నారని పేర్కొన్నారు. వివిధ గ్రూప్స్ పరీక్షల నిర్వహించి 57వేల మందికి ఉద్యోగాలను కల్పించినట్లు చెప్పారు మెగా జాబ్ మేళా నిర్వహించి వేలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగావకాశాలను కల్పించే విధంగా కృషి చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి అభినందనలు తెలిపారు.కార్యక్రమం లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద కుడా ఛైర్మన్ ఐనగాల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, డీఎఫ్ వో అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.





# మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహిద్దాం

## తెలంగాణ మాలమహానాడు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీరాం వెంకటేష్



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

ప్రతి సంవత్సరం ఏప్రిల్ మాసంలో వచ్చే జాతి మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ జయంతులను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ మాల మహానాడు నియోజకవర్గ ఇంచార్జి శ్రీరామ్ వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం చేర్యాల పట్టణంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈనెల ఏప్రిల్ మాసంలో 5న జగ్జీవన్ రావు,11న జ్యోతిరావు పూలే,14న అంబేద్కర్ పుట్టినరోజులు ఉన్నందున, సామాజిక చైతన్యమూర్తుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం ద్వారా ఆనాటి సమాజంలోని పీడన, అంటరానితనం, అసమానతలు వంటి దుర్మార్గపు రుగ్మతల ను రూపుమాపడానికి చేసిన త్యాగాల చరిత్ర భావితరాలకు తెలియజేయడానికి ఉపయోగపడుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా మేధావులు యువకులు, బుద్ధిజీవులు మరియు బడుగు బలహీన వర్గాల ప్రజలు జయంతుల కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# ఆర్టీసీ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి...

## సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ ఆర్టిసి డిపో పరిధిలో పనిచేస్తున్న స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని... సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ కోరారు. శుక్రవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో జనగామ డిపో మేనేజర్ స్వాతికి స్వీపర్లు ఎదుర్కొంటున్న... వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సుంచు విజేందర్ మాట్లాడుతూ... డిపో బస్టాండ్ ఆవరణలో పనిచేస్తున్న స్వీపర్లు మెకానికులు వివిధ కేటగిరీల వారిగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వారికి పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని వారు కోరారు. స్వీపర్లకు యూనిఫామ్స్ గుర్తింపు కార్డులు సబ్బులు నూనెలు గ్లౌజులు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈఎస్ఐ కార్డు భోజనం విరామం సమయంలో విశ్రాంతి తీసుకోవడానికి విశ్రాంతి గది ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కమల, రేణుక, శోభ, స్వప్న, స్వరూప, సువార్త, కోమల, లక్ష్మి , రేణుక, శోభ పాల్గొన్నారు.




OPPO F25 Pro 5G

# దేశ వ్యాప్తంగా జై-బాపు, జై-భీమ్, జై సంవిధాన్ ప్రచారం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శుక్ర వారం ఏఐసీసీ,తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు,రంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహరెడ్డి నేతృత్వంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం శుక్రవారం శేరిలింగంపల్లి/చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మదీనగూడా కిన్నెర గ్రాండ్ హెూటల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి జనరల్ సెక్రటరీ,కనెక్ట్ సెంటర్ ఇంచార్జ్ శ్రీ.దుర్గం భాస్కర్ ,ఏఐసీసీ కోఆర్డినేటర్ పులి అనిల్ కుమార్,చేవెళ్ల/శేరిలింగంపల్లి నియోజకవర్గ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ టీపీసీసీ కోఆర్డినేటర్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి గారు,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జ్ భీమ్ భరత్ , కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ ,శ్రీమతి.పూజిత గౌడ్ పాల్గొని నియోజకవర్గ పరిధిలో



చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సందేశని కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరించి,కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ

భారత్ దేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుందని,గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమనపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నదని,రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ,గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీస్కొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కలరాస్తున్నదని అన్నారు.. భారత్ దేశం మన ఉమ్మడి బాధ్యత భారత్ దేశం మన కుటుంబం,మన సమాజం,మన ఆశ ఆకాంక్ష,మనం అనే భావనే మన జాతీయతా,జాతీయ భావనతో దృఢమైన సమాజాన్ని నిర్మిద్దాం,రాజ్యాంగం చూపిన మార్గంలో పయనిద్దాం అని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని,భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను,మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ దాని అనుబంధ సంస్థల దాడులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని “అవమానించేలా” పార్లమెంటులో హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తూ కాంగ్రెస్ కేంద్ర పెద్దలు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి పిలుపు ఇచ్చిందని.జాతి ఐక్యత ముఖ్యం అని మహాత్మాగాంధీ పేర్కొన్న మాటలను గుర్తు చేస్తూ,డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవించుకుందామని%ౌ %“మహాత్మాగాంధీ” చూపిన బాటలో



ముందుకు సాగాలని,”అంబేద్కర్” అందించిన “రాజ్యాంగాన్ని”అనుసరిస్తూ మనం అందరం ఈ మూడు సూత్రాలతో దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుందని,జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఏఐసీసీ,టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పిలుపు మేరకు నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కోర్డినేటర్,కాంటెస్టడీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మహిళా అధ్యక్షులు, మహిళా నాయకులు,టెంపుల్ కమిటీ మెంబర్స్,యూత్ కాంగ్రెస్,ఎన్.ఎస్.యు.ఐ నాయకులు,మైనారిటీ నాయకులు,ఎస్.సి,బీసీ,ఓసి,ఎస్టీ,మైనారిటీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రవాణా, పంపిణీని వేగవంతం చేయాలి

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...**

**నూతన ఆహార భద్రత కార్డుల (రేషన్ కార్డులు) దరఖాస్తుల పరిశీలనను త్వరగా పూర్తిచేయాలి...**

**పేదలతో కలిసి ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు భోజనం చేయాలి...**

**సన్న బియ్యం పంపిణీ పథకంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్....**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రవాణా, పంపిణీని వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం, హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి రాష్ట్ర



పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ దృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కిలో బియ్యానికి రూ. 40కి పైగా వెచ్చించి ప్రజలకు ఉచితంగా సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు




బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేశారని, దీన్ని గమనించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యాన్ని 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందన్నారు. రేషన్ దుకాణాలకు సన్న బియ్యం సరఫరా రవాణాను వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి, సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

# కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలను మినీ యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి




## ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ కె ఆర్ ఆర్ అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మినీ యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం (స్పోర్ట్స్ డే) నిర్వహించిన సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ కొండపల్లి రాఘవమ్మ రంగారావు కోదాడ ప్రాంత విద్యాభివృద్ధి కోసం 55 ఎకరాలు దానం ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. వారి ఆశయం కలలు నెరవేర్చే విధంగా కేఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతామని పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే కొత్త కోర్సులు పీజీ కోర్సులు మంజూరు చేయడంతో పాటు కళాశాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. కళాశాల విద్యార్థులను చూస్తుంటే ఆర్కిటెక్ ఇంజనీర్ గా చదివిన రోజులు గుర్తుకొస్తున్నాయని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్తో పెడదారిన పడుతున్న పరిస్థితులు ఉన్నాయని వాటి నుంచి బయటపడి మంచి పుస్తకాలను చదివి గొప్పగా రాణించి కళాశాలకు తల్లిదండ్రులకు కోదాడ ప్రాంతానికి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవ అలవర్చుకోవాలన్నారు. కళాశాలకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హడస రాణి మేడం కళాశాల అభివృద్ధి నివేదిక చదివి వినిపించి మాట్లాడుతూ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నత హోదాలో ఉన్నారని అందరూ కళాశాల అభివృద్ధి కోసం కృషిచేసి నాటి పూర్వ వైభవ్ కళాశాలకు తేవాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ సబ్జెక్టులలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బంగారు పతకాలు, క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్స్ డాక్టర్ అందే సత్యం, అరవపల్లి శంకర్, మంత్రి ప్రగడ శ్రీధర్, మెరిట్ స్కాలర్షిప్ కమిటీ కన్వీనర్ రిటైర్డ్ హెడ్మాస్టర్ ముత్తవరపు రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ, వైస్ చైర్మన్.. అధ్యాపక బృందం బి. సైదిరెడ్డి, డాక్టర్ నిర్మల కుమారి, శ్రీలత, నాగిరెడ్డి, ఫ్రాన్సిస్ యాకోబ్, వి.వి.రెడ్డి, జి సైదులు, ఎస్ఎం రఫీ, పల్లపాటి సైదులు, టి. రాజు,కే సైదులు, ఆకుల రాజు, సైదమ్మ, సుమలత, జి ఎల్ ఎన్ రెడ్డి, విజయకర్ మల్లయ్య, శ్రీలక్ష్మి, సూపరిండెంట్ యాదమ్మ, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.








# పేద ప్రజల కోసం సన్న బియ్యం పంపిణీ



**—సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని ఏలాంటి అవకతవకలు లేకుండా పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో కలిసి సన్న బియ్యం పంపిణీ పై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, ్లా అదనపు కలెక్టర్,పి.రాంబాబుతో కలిసిపాల్గొన్నారుఈ కాన్ఫరెన్స్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వం పేద ప్రజల కోసం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ పథకాన్ని జిల్లా కలెక్టర్ లు వారి వారి జిల్లాలలోని అన్ని మండలాల్లో వైభవంగా ప్రారంభోత్సవాలు చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమానికి పత్రికలు, ఛానళ్లలో పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని సూచించారు. సన్న బియ్యం తరలింపు రవాణాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. చౌక ధరల దుకాణాల వద్ద మహిళలకు, పురుషులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. మంచి నీటి, నీడ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం 40 రూపాయలకు కిలో బియ్యం కొనుగోలు చేసి ఒక్కొక్క వ్యక్తికి 6 కిలోల చొప్పున అందించడం జరుగుతున్నదని, సన్న బియ్యానికి మంచి డిమాండ్ ఉన్నందున బియ్యం పంపిణీలో అవకతవకలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాపాలన గ్రామసభలలో నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి త్వరిత గతిన విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ వల్ల రేషన్ కార్డులు జారీ చేయాల్సి ఉన్నదని అందువల్ల విచారణ ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించి అనర్హులను గుర్తించి కార్డులను మంజూరు మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి, పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ఇప్పటికే అన్ని జిల్లాలలో కలెక్టర్లు సన్న బియ్యం పథకాన్ని చాలా చక్కగా అమలు చేస్తున్నారని అభినందించారు. ప్రణాళిక బద్దంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని సూచించారు. ప్రతి మండలంలో చౌక ధరల దుకాణం వద్ద లబ్ధిదారులు బారులు తీరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బియ్యం రవాణాలో లోపాలు లేకుండా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో ఎక్కడైనా లోపాలు తలెత్తితే వెంటనే ప్రభుత్వానికి తెలియచేయాలని తెలిపారు. ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన తీసుకు రావాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 610 చౌక ధరల దుకాణాలు ఉన్నాయని ఇప్పటి వరకు 3800 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సుమారు65శాతంచౌ కదుకాణాల కుతరలించామని ,ప్రజలకు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన 2200 మెట్రిక్ టన్నులు బియ్యాన్ని ప్రతిఒక్కరికి పంపిణి చేస్తామన్నారు. తీసుకున్నామని తెలిపారు.

# సమస్యలు పరిష్కరించాలంటూ ఖమ్మంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల ధర్నా

## -టెర్మినల్ లీవ్ ఎన్ క్యాష్మెంట్‌ను వెంటనే చెల్లించాలి

## -ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు తూము నరసింహారావు, జె.నాగేశ్వరరావుల డిమాండ్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఆర్టీసీ సంస్థ అభివృద్ధి కోసం దశాబ్దాల పాటు చాలీచాలని జీతాలతో పనిచేసి వయసు పరిమితులు రీత్యా ఉద్యోగ విరమణ చేసిన తమకు జీవనం భారంగా మారిందని ఆర్టీసీ సంస్థ నుండి తమకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (ఆప్రా) ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూము నరసింహారావు ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు జె.నాగేశ్వరరావు లు ఆర్టీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం ఉదయం ఖమ్మం ఆర్టీసీ డిపో వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్-ఎస్ డబ్ల్యూ ఎఫ్(సిఐటియు అనుబంధం) డిపో కమిటీ అధ్యక్షులు పగిళ్ళపల్లి నరసింహారావు అధ్యక్షతన జరిగిన ధర్నాలో తూము నరసింహారావు జె నాగేశ్వరరావు లు మాట్లాడారు.స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జరిగిన ధర్నా కార్యక్రమంలో నరసింహారావు నాగేశ్వరరావు లు ప్రసంగిస్తూ గత మూడు సంవత్సరాలుగా రిటైర్డ్ అయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన టెర్మినల్ లీవ్ ఎన్ క్యాష్మెంటు ను వెంటనే చెల్లించాలని,2017,2021 వేతన సవరణ బకాయిలను ఏరియర్స్ తో సహా వెంటనే చెల్లించాలని,అదేవిధంగా ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్(ఈపీఎస్) బకాయిలను చెల్లించి విశ్రాంత ఉద్యోగులందరూ హయ్యర్ పెన్షన్ పొందే అవకాశం కల్పించాలని,రిటైర్డ్ ఉద్యోగుల భార్యా భర్తలు ఇద్దరికీ సూపర్ లగ్జరీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యానికి అనుమతించాలని,రిటైర్డ్ ఎంప్లాయిస్ మెడికల్ ఫెసిలిటీ స్కీమ్ (ఆర్ఇఎంఎస్)లో ఉద్యోగి మరియు స్పౌజ్ వైద్యానికి ఉమ్మడిగా 20 లక్షల వరకూ పెంచాలని విశ్రాంత ఉద్యోగులకు కనీస పెన్షన్ 9000 ల రూపాయలు గా నిర్ణయించాలని ఈపీఎఫ్ చెల్లింపుకు కరువుభత్యం వేతన ఒప్పందాలను లింకు చేయాలని హయ్యర్ పెన్షన్ కోసం ఈపీఎస్ డబ్బులు చెల్లించినప్పటికీ హయ్యర్ పెన్షన్ పొందలేని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని హయ్యర్ పెన్షన్ కోసం డిమాండ్ నోటీసు వచ్చి తెలియక అవకాశం కోల్పోయిన వారికి మరొక అవకాశం కల్పించాలని ఆర్టీసీ ఉద్యోగం నుండి రిటైర్ అయిన తర్వాత ఏ విధమైన ప్రభుత్వ పెన్షన్ లేనందున రిటైర్డ్ అయిన ఆర్టీసీ ఉద్యోగులందరికీ తెల్లరేషన్ కార్డులు ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజినల్ సహాయ కార్యదర్శి వి.రమేష్ డిపో కమిటీ అధ్యక్షులు పగళ్లపల్లి నరసింహారావు సహాయ కార్యదర్శి గడ్డం వెంకటయ్య ఉపాధ్యక్షులు బుగ్గవీటి లింగమూర్తి ఆర్గనైజింగ్ కార్యదర్శి మద్దెల బాబు నాయకులు ఖయ్యూం యండి గౌస్ ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఆర్.వీరభద్రయ్య కీసర వెంకటరెడ్డి ఆకుతోట శ్రీనివాసరావు రంగా రామారావు కె.మధుసూధన రావు ఉర్లుగొండ వెంకన్నషేక్ బాషా యండి అహ్మద్ చుట్టకుదుళ్ల రఘు పొగాకు వెంకటకృష్ణ బంగారు గురుబ్రహ్మాచారి వరయ్య జె.వెంకటేశ్వర్లు ఎఆర్ ప్రసాద్ పి.ఆర్.వి రావు ఎన్ ఎన్ రావు ఏఎస్ రావు కేఎస్ పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ నల్ల చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

## -ఖమ్మంలో ముస్లింల నిరసన ప్రదర్శన

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

వక్ఫ్ సవరణ నల్ల చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ముస్లిల పై కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని ముస్లింల హక్కులను హరిస్తున్న మోడీ ప్రభుత్వం వైఖరీ మానుకోవాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం రేవతి సెంటర్ వద్ద ఉన్న మస్జీద్- ఎ-వాహిదియా కమిటీ ఆధ్వర్యంలో ముస్లింలు భారీ ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. శ్రీదేవి ఆసుపత్రి వరకు ప్రదర్శన కొనసాగింది. అనంతరం అవాజ్ గౌస్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివా రెడ్డి ముఫ్తీ అమిర్ హమ్జ అవాజ్ గౌస్ లు మాట్లాడుతూ ఒక పథకం ప్రకారంగా బీజేపీ ఆర్ ఎస్ ఎస్ విశ్వ హిందూపరిషత్ బజరంగ్దళ్ ఏజెండా ను అమలు చేస్తూ ముస్లింపై కావాలని అణచి వేసేందుకు నల్ల చట్టాలను తీసుకుస్తున్నారు.వాక్ఫ్ ఆస్తులను బడాబాబులకు అమ్మటం కోసం ఈ బిల్లు ని తీసుకోచ్చారని అర్ధరాత్రి 2:30 కి బిల్లు ని అమోదించటం ప్రజలను ప్రక్కదోవ పట్టియటం ఆగమేఘాల పై ఈ బిల్లు ని ఎందుకు అమోదించారు.ఈ చట్టాన్ని ఎందుకు తీసుకోచ్చారు కేవలం ఒకటే లక్ష్యం మైనార్టీల వద్ద వున్నా వక్ఫ్ భూములను కజేయాలనీ మైనార్టీలకు వున్నటువంటి ఆధారాన్ని తీసేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం తీవ్రంగా విమర్శించారు. ముస్లిం ల గురించి మాట్లాడే అర్హత మోడీ కి వుందా పార్లమెంట్ లో కానీ రాజ్యసభ లో కానీ ఒక్క ముస్లిం కి కూడా అవకాశం కలిపించని ఈ బీజేపీ ప్రభుత్వం మైనార్టీ హక్కుల గురించి అర్ధరాత్రి వరకు మాట్లాడటం సిగ్గు చేటు అయిన విషయం అని విద్య ఉపాధి వైద్యం అధిక ధరలు దీని మీద మాట్లాడకుండా కేవలం ఉదయం లేస్తే ముస్లింలను కించపరుస్తూ దేశాన్ని విభజించే ఉపన్యాసాలు ఇస్తూ ప్రజలను మతోన్మాదం వైపు నెట్టుతు గోది మీడియా అన్ని ఛానల్స్ లో 24 గంటలు నిర్వహించే దేశాన్ని ముక్కలు చేసే మతోన్మాదాన్ని పోషించే చర్చ వేదికల తో ప్రజలను ప్రక్క దోవ పట్టించారాని హిజాబ్ త్రీబుల్ తలాఖ్ హలాల్ బూల్డజర్ అన్ని రకాల వేధింపులు చట్టాలతో ముస్లిం మైనార్టీలను భయ భ్రంతులను చేసి చివరికి వారికీ వున్నా భూములు కజేయటం కోసం వక్ఫ్ సవరణ నల్ల చట్టాన్ని తీసుకొచ్చారని తీవ్రంగా విమర్శించారు.ఈ కార్యక్రమం లో సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి అవాజ్ జిల్లా కార్యదర్శి గౌస్ ముఫ్టీ అమీర్ హమ్జ ఎండీ రెహమాన్ రసూల్ షకీల్ అబ్దుల్ ఎండీ ఇస్మాయిల్ మస్తాన్ ముబీన్ మీరా ఖాసీం పాషా తదితరులు పెద్దలు పాల్గున్నారు.



# అల్విన్ కాలని లో అనుమానాస్పద మృతి

## నిర్మాణంలో ఉన్న ఇంటి పై నుంచి పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



**అక్షిత న్యూస్ / గాజులరామారం:**

జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్విన్ కాలనీ వాసులను భయాందోళనకు గురిచేసే సంఘటన గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. నిర్మాణం కొనసాగుతున్న ఇంటి పై నుంచి ఓ గుర్తు తెలియని వ్యక్తి కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు , రాత్రి 1 గంటల సమయంలో సమీపవాసులు ఒక్కసారిగా పెద్ద శబ్దం వినిపించడంతో బయటకు వచ్చి చూడగా, ఓ మృతదేహం కింద పడి ఉండటం గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, జగద్గిరిగుట్ట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోలీసుల అనుమానాల ప్రకారం, మృతుడు అర్ధరాత్రి దొంగతనానికి వచ్చి ఉండవచ్చుని, ఇంటి పైకి ఎక్కి కిందికి వచ్చే సమయంలో మెట్లపై నుండి కాళ్లు జారిపడ్డట్టు సీసీటీవీ ఫుటేజ్ సేకరించారు . అయితే అతను ఎవరో, ఎక్కడి నుండి వచ్చాడో ఇప్పటి వరకు సమాచారం లేదు. మృతుడి వయస్సు 30 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండొచ్చుని అంచనా. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనా స్థలంలో ఫోరెన్సిక్ బృందం ఆధారాలు సేకరిస్తోంది. సీసీ కెమెరా ఫుటేజ్‌లు కూడా పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు. ఇలాంటి ఘటనలు నివారించాలంటే నిర్మాణ స్థలాల్లో రాత్రి వేళ భద్రతా ఏర్పాట్లు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

అక్షిత,సూర్యాపేట ప్రతినిధి:

స్థానిక సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జీవివి ఫంక్షన్ హాల్లో స్పందన డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు విద్యార్థిని విద్యార్థులు నృత్యాలతో అలరించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తిక్కుల శ్రీనివాస్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ సైదారావ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిగమించాలని మరియు విద్యతోపాటు క్రీడలు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులకు మానసిక ఉత్సాహాన్ని తోడ్పాటు ఇస్తాయని తెలియజేశారు ఈ సందర్భంగా ఉత్తమ బోధన చదివిన విద్యార్థిని విద్యార్థులను ప్రశంసించి అభినందించారు . ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తుందని పేదలకు సన్నబియ్యం ఇవ్వాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు.అలాగే సన్నరకం వరి పండించిన రైతులకు 500/- బోనస్ ఇస్తున్నామని తెలిపారు.రైతులు దళారులకు దళారులకు వద్దు అమ్మి మోసపోవద్దన ప్రభుత్వ కోనుగోలు కేంద్రాల్లో అమ్మి గిట్టుబాటు ధర పోందాలని ఈ సందర్భంగా వారు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమ్మినేని రమేష్ బాబు మాజీ యంపిటిసి భిచ్చాల భిక్షం ఎల్లయ్య అన్వేష్ పుల్లారెడ్డి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం...పేదలకు వరం

**యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, ఏయంసి మాజీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి..**

**అందోలు, అక్షిత ప్రతినిధి:**

ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకం పేదలకు వరమని అందోలు మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి. ప్రవీణ్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శేరి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం అందోలు మండల పరిధిలోని కన్సాన్ పల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు.గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో దొడ్డు బియ్యం తినలేక, సన్న బియ్యం కొనలేక, పేద ప్రజలు పలు రకాల ఇబ్బందులు పడ్డారని దీంతో దొడ్డు బియ్యం పక్కదారి పట్టాయని ఆరోపించారు. కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ కృష్ణ, మాజీ ఎంపిటిసి బాలయ్య, నాయకులు మొరబోయిన కృష్ణ, తెనుగు మహిపాల్, రమేష్ గౌడ్, వీరన్న, వని ప్రభు, మొరబోయిన ఈశ్వరయ్య, నాయికిని మాణయ్య, కలపల్లి ప్రభు తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ అభివృద్ధికి నిధులివ్వించండి

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

వ్యాపార వాణిజ్యపరంగా మూడు జిల్లాలకు కూడలి నియోజకవర్గం లోని అతిపెద్ద మార్కెట్ అయిన తిరుమలగిరి మార్కెట్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ శుక్రవారం నాడు హైదరాబాదులో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, రాష్ట్ర మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయికి వినతిపత్రం అందజేశారుగా, గతంలో ఎంతో అభివృద్ధి చెంది జిల్లాలోని పేరుగాంచిన తిరుమలగిరి మార్కెట్ కు గత పాలకులు నిధులు మంజూరు చేయకపోవడంతో అభివృద్ధిలో వెనుకబడిపోయిందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న ప్రజాపాలన తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ సారథ్యంలో తిరుమలగిరి మార్కెట్ అభివృద్ధికి ఇతో దికంగా నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే దూర ప్రాంతాల నుండి తమ సరుకులను కొనుగోలు చేయడానికి వచ్చే రైతులకు పలు సౌకర్యాలతో పాటు గ్రామాల్లో సిసి రోడ్లు, మార్కెట్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడానికి తాను కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని రైతులకు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయల బోనస్ రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని అన్నారు. తిరుమలగిరి మార్కెట్ అభివృద్ధి పథంలో పయనించాలంటే నిధులు మంజూరు చేయాలని వారు కోరారు.

# ఎస్ ఎల్ కె టాలెంట్ స్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట పట్టణంలోని భగత్ సింగ్ నగర్ లో ఎస్ ఎల్ కే టాలెంట్ స్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లగిశెట్టి త్యాగరాజు, ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యార్థుల్లో దాగిఉన్నప్రతిభను సృజనాత్మకతను వెలికితీసిప్రోత్సహించాలని, విద్యార్థి దశ నుండి స్వీయ క్రమశిక్షణ ఉంటేఏరంగంలోనైనారాణించవచ్చని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన 19వ వార్డు మాజీ కౌన్సిలర్ సుంకరి అరుణ రమేష్ మాట్లాడుతూ.విద్యార్థులు క్రమశిక్షణ, పెద్దలను గౌరవించడం, అలవర్చుకొని మంచి నడవడితో మెలగాలని బావి భారత పౌరులుగా ఎదగాలని కోరారు.ఈ వేడుకలలో చిన్నారుల వేషాధారణ నృత్యాలు ప్రత్యేకంగా అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ కే ఎల్ కే కాలేజీ చైర్మన్ అంగిరేకుల నాగార్జున, ఎస్ ఎల్ కే చైర్మన్ సుంకరి నగేష్, ప్రత్యేక అతిథులుగా మాజీ వార్డు కౌన్సిలర్ సుంకరి రమేష్ అరుణ, న్యూ సిటీ సెంట్రల్ స్కూల్ కరెస్పాండెంట్ ఆర్. శ్రీనివాసనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని పరిరక్షించుకోకుంటే ఇబ్బందులు తప్పవు

**చేర్యాల(దుల్మిట), అక్షిత ప్రతినిధి:**

జై బాబు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు, శుక్రవారం దూలిమిట్ట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు కోలా సాయిల్ గౌడ్ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంచార్జ్ శివ రాత్రి కుమార స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మోడీ అవలంబిస్తున్న తీరును ప్రజలకు వివరించారు. ఎంతో శ్రమించి రాసిన రాజ్యాంగం పట్ల కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని, అందరి సమ్మతితో ఆమోదింపజేసి అమల్లోకి తీసుకువచ్చిన రాజ్యాంగాన్ని, అధికార హాహంతోనే బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారుస్తుందని అన్నారు. అదే జరిగితే బడుగు బలహీన వర్గాల ప్రజలకు, మైనార్టీలకు అన్యాయం జరుగుతుందని గుర్తు చేశారు. ప్రజలు ఇప్పటికైనా మేల్కొని మన హక్కులను మనం కాపాడుకునేలా ప్రతి ఒక్కరు జై బాపు జై భీమ్ జై సవిధాన్ కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, మహిళ నాయకురాలు, మండల గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

